

# జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 06 | సంచిక 268 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 24, ఆగస్టు 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్



# వ్యవస్థలు.. వ్యసనపరులు



హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

అధికారాన్ని దుర్వినియోగపరచడం పచ్చి మోసమని అంతకన్నా మరో వ్యసనం లేదని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా మందలించారు. ఆత్మగౌరవం సంపుకొని బతకడం అంతా ఇజ్జతి తక్కువ బ్రతుకు ఈ లోకంలో మరేది లేదన్నారు. సమూల నాశనాన్ని చూసి సంబరపడుతూ సంచులు నింపుకోవడమే మార్గంగా ఎంచుకుంటున్నారు. పైస సంపాదన పట్ల లెక్కలేనంత దుర్బుద్ధి కలిగి జీతాలకు పని చేయకుండా లంచాల కోసం పనిచేసే అధికార యంత్రాంగం ప్రతి ప్రభుత్వ వ్యవస్థలో తయారవ్వడం వల్ల ఇంటి తలుపులకు చెదలు పడితే ఎలా చెదిరిపోతుందో ప్రభుత్వ వ్యవస్థలకు అవినీతి వ్యసన పరులు అలా తయారయ్యారన్నారు. ప్రతి మనిషి కుటుంబంలో అక్కా చెల్లె అమ్మ భార్య బిడ్డలు అందరూ ఉంటారని మరిచిపోయి ప్రభుత్వ వ్యవస్థలలో పనిచేసే మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ అవమానకరంగా మాట్లాడుతూ వేధింపులకు పాల్పడే అధికారులను చెప్పుతో తన్ని సమాధానం చెప్పే విధంగా మహిళలంతా కలిసిమెలిసి ఉండాలన్నారు. ముఖ్య ప్రధాన శాఖలలో అధికారులైతే రాజకీయ పలుకుబడి ఉపయోగించడం లేదంటే మహిళలను అడ్డం పెట్టుకొని వ్యసనాలకు పాల్పడుతూ అక్రమంగా సొమ్ము సంపాదించుకునే మార్గాలను

- మిగతా 2లో..





డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



వ్యక్తుల కోసం కాదు వ్యవస్థల బాగు కోసం పనిచేయాలి

మోసగాళ్లే వ్యవస్థలను మోసం చేస్తున్నారు

అధికారులు,వ్యక్తుల మెప్పుకోసం మహిళలను వేధిస్తున్నారు

రహస్యం ఏం లేదు అంతా బహిర్గతంగా నిలుదోపిడి చేయడమే

ఒకప్పుడు తిండికి నోచుకోనోళ్ళు నేడు వందల వేల కోట్లకు ఎలా పరిగెత్తారు

ఆడవాళ్లను వేధించేవాల్లకు అండగా నిలుస్తున్నారు

ఎంతకు దిగజారైనా పైసల సంపాదన మాత్రం మారటం లేదు

వ్యవస్థల పట్ల వ్యక్తిత్వం కలిగిన వాళ్ళు ఎక్కడో ఒక కాడ ఒకరిద్దరు కలరు

ప్రభుత్వం ప్రభుత్వ అధికారులపై పెట్టుకున్న నమ్మకాన్ని అమలు చేస్తున్నారు

ప్రభుత్వ వ్యవస్థల సొమ్మును పంచుకు తింటున్నారు : డాక్టర్ బరిగెల శివ

## ఓట్ చోరీపై.. రాష్ట్రంలోనూ నిరసనలు

లోగోను ఆవిష్కరించిన సిఎం రేవంత్

పార్టీపరంగా బీసీలకు 42 శాతం టికెట్లు

బిసి బిల్లుపై సుప్రీంలో సవాల్‌కు నిర్ణయం

కెసిఆర్ సవరణతో బిసిలకు తీరని అన్యాయం

గాంధీభవన్ సమావేశంలో సిఎం రేవంత్ వ్యాఖ్యలు

హైదరాబాద్,ఆగస్ట్23(జై భీమ్ న్యూస్):



ఓట్ల చోరీ వ్యవహారంపై ఏఐసీసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. ఈ క్రమంలోనే ఓట్ల చోరీకి సంబంధించిన ప్రచార లోగోను సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, పీఏసీ సభ్యులతో కలిసి లోగోను విడుదల చేశారు. ఓట్ల చోరీపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల భాజపాపై విమర్శలు ఎక్కుపెట్టిన విషయం తెలిసిందే. ఓట్ల చోరీని అడ్డుకుందామని.. రాహుల్ గాంధీ పోరాటానికి

- మిగతా 2లో..



## మంచి చేస్తుంటే అడ్డుపడడం సహజం

మూసీ పునరుద్ధరణలో వెనక్కి పోము
మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ

2

## నేడు మఖ్దూం భవన్‌కు సురవరం భౌతిక కాయం

సురవరంకు దత్తాత్రేయ నివాళి

2



## ప్రజా అభీష్టం మేరకు పనిచేస్తున్నాం

ప్రజాసేవకు పూర్తిగా కట్టుబడి ఉన్నాం

పేద ప్రజలకు అండగా నిలవడం కోసం సొంత నిధులను ఖర్చు చేస్తున్నాం

సమాజ మార్పు కోసం కలసి ముందడుగు వేస్తున్నాం

ప్రజా సంక్షేమ పథకాలను పాలకుర్తిలో పక్కాగా అమలుపరుస్తున్నాం

సమాజ శ్రేయస్సును కోరుకునే ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలి



2



# వ్యవస్థలు.. వ్యసనపరులు

మొదటి పేజీ తరువాయి

దొడ్డిదారిలా కాకుండా రాజమార్గం గూండానే సంపాదిస్తూ మాకు తిరుగులేదని విర్రవీగుతుండడం ప్రభుత్వ వ్యవస్థలను చూస్తూ చూస్తూ ఏ విధంగా నాశనం చేస్తున్నారో పసిగట్టాలన్నారు.అధికారులను ఏమైనా మాటంటే ఏదైనా ప్రశ్నిస్తే ఎక్కడ లేని విధంగా పొడుసుకొస్తూ సమాజాన్ని మొత్తం సర్వనాశనం చేసే విధంగా అక్రోషంతో రగిలిపోయి ఆడ మగ తేడా లేకుండా విచ్చలవిడి దుర్భాషలకు పాల్పడుతున్నా రన్నారు.అధికారమనేదే ఒక వ్యసనంలా తయారై వ్యవస్థను బాగు చేయాల్సిన అధికారులు అధికారం పదవి లభించగానే పదవి వ్యామోహంలో అధికార దుర్వినియోగాలకు పాల్పడుతూ అందినంత దోచుకోవడం లేదంటే వ్యవస్థలను నాశనం చేయడం అడ్డొచ్చినోళ్లను కేసులో పాలు చేయడం లేదంటే కుటుంబ సభ్యులలోని మహిళలను విపరీతంగా దూషించడం ఆనవాయితీగా పెట్టుకొని మరీ అక్రమ సొమ్ము సంపాదిస్తున్నారన్నారు.పదవుల కోసం పాకులాడడం పదవులు వచ్చాక పైసలు సంపాదించడం వ్యసనంగా పెట్టుకోని అటువైపుగా మారడాన్ని ఉపేక్షించేది లేదన్నారు. వ్యసనపరులంతా ఒక్కటై వ్యవస్థలను భ్రష్టపట్టిస్తున్నారని తీవ్రంగా మండి పడ్డారు.వెధవ ఆలోచనలు కలిగిన వ్యక్తులు మాత్రమే అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఆడవాళ్లను పనికట్టుకుని వేధిస్తున్నారన్నారు.అలాంటి వారందరూ వెధవ వేషాలతో కూడిన వ్యసనాలను కూడా అధికారంలో ఒక భాగంలో ఫీల్ అవుతున్నారన్నారు.పచ్చి మోసగాళ్లంతా వ్యవస్థలపై ఎగబడి పగబడుతున్నా రన్నారు.పదవి దొరికిందంటే ఇక తిరిగే లేనివిధంగా మన లేదు మంది లేదు మంది కొంపలు ముంచడానికి తెగ ఎగబడుతున్నారన్నారు. ప్రస్తుత దినాల్లో ఆదర్శ పురుషుల్లాగా చలామణి అయ్యేది కూడా అవినీతి అక్రమార్కులేనని తేల్చి చెప్పారు.వాళ్లదే రాజ్యం వాళ్లదే అధికారం వాళ్ళదే సంపాదన వాళ్లు చెప్పిందే వేదం చేసిందే శాసనం అనే విధంగా ప్రభుత్వ వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని వ్యక్తుల ప్రాణాలను తోడేస్తూ వ్యసన క్రాంతుల్లాగా మారిపోయి అడ్డగోలు సంపాదనకు ప్రభుత్వ వ్యవస్థలను అడ్డాలుగా మలుచు కుని సంపాదిస్తున్నారన్నారు.ఆత్మగౌరవంతో బతకడం మానేసి అడ్డమైన నిందలను ఆదర్శవంతమని భావించు కుంటూ కాలం గడుపుతుండడం అవినీతి అక్రమార్కుల మేధస్సు మందగిల్లడానికి బలుపు ఎక్కడానికి తప్పుడు పనులు చేయడానికి అదునుగా పెట్టుకుంటున్నారన్నారు. అధికారుల లోపల్లోని మానవ మృగాల స్వభావాన్ని ఇతర మనుషుల మీద రుద్దుతూ ఇతర మనుషుల మీద చూపిస్తూ ఇతర మనుషులను కించపరిచే విధంగా చూస్తూ ఇతర మనుషులను మానసిక వేధింపులకు గురిచేస్తూ సాటి మనుషులను మనుషుల్లాగా చూడకుండా మదమెక్కిన పైస సంపాదనతో కండ్లు నెత్తికెక్కించుకొని దాన్నే అధికారపాలనగా భావిస్తూ వాళు ృపరేషన్ అవ్వడమే కాకుండా ఇతరులను కూడా పరేషాన్ చేస్తూ సతాయిస్తున్నారన్నారు.అక్రమ సంపాదనకు మరిగినోళ్లు సన్నాసుల కన్నా అద్వానమైన జీవిత విధానాన్ని కొనసాగిస్తూ సమాజంలో చిల్లర గ్రూపులను అసాంఘిక శక్తుల గ్రూపులను గంజాయి గ్రూపులను తాగుబోతు గ్రూపులను చేతిలోకి తీసుకొని అక్రమంగా సంపాదించిన సొమ్మును ధారాదత్తంగా పంచి పెడుతూ సమాజంలో విలువలతో బతుకుతున్న వ్యక్తులపై మానసిక ఆర్థిక శారీరక దాడులు చేయిస్తుండడమే కాకుండా కుటుంబ సభ్యుల పట్ల అనరాని మాటలను అనిపిస్తూ అక్రమ సంపాదకుల లాంటి వ్యసనపరులకు అడ్డు తగలకుండా బెదిరింపులకు పాల్పడుతూ, కట్టుదిట్టమైన జాగ్రత్తలు పాటిస్తున్నట్లు నటిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ఉండడమే కాకుండా వ్యవస్థలలోని నిధులను ఊడ్చేసుకోబోతున్నారన్నారు. మనిషికైనా, అధికారికైనా అహంకారమనే స్వభావం నెత్తికేక్కాక అవినీతి అక్రమాలను అలింగనం చేసుకోవడం అలవాటైపోతుందని తెలియజేశారు.మనిషి గుణం మాంసం కాడ మనిషి స్వభావం మనీ కాడ బయటపడుతుందని ఏ విధంగానైతే పెద్దలు అంటుంటారో అలాంటి స్వభావం కలిగిన అధికారులు ప్రతి ప్రభుత్వ శాఖలో లెక్కకు మించి స్థాయికి మించి కలరన్నారు.పనికట్టుకొని అక్రమంగా సంపాదించే ప్రభుత్వ అధికారులందరూ అవినీతి నిరోధక శాఖలకు పాటుపడుతూ విచారణలో భాగంగా దుర్బలమైన ఆస్తులను సంపాదించారని లెక్కలే నన్ని కేసులు వెలుగులోనికి వస్తున్నప్పటికీ అవే ప్రభుత్వ శాఖలలో అవినీతి మాత్రం తగ్గడం లేదన్నారు.అధికారం అనగానే వ్యసనాలకు వేధింపులకు అడ్డాలుగా మారిపోయి అధికార స్థాయిని మించి అక్రమాస్తులలో కుబేరులుగా తయారవుతున్నారని తీవ్రంగా మండిపడ్డారు.మురికి చెత్తలో మురికి నీరు పేరుకుపోయినట్లు ప్రభుత్వ వ్యవస్థలలో అధికార వ్యసనపరులు అక్రమాస్తుల సంపాదకులుగా అధికార దుర్వినియోగపరులుగా తయారవుతున్నారన్నారు.అధికార హెూదాలకు వచ్చే ప్రభుత్వ ఫలాలు ఇతరత్రా అలవెన్స్ పెద్ద మొత్తంలో వస్తున్నప్పటికీ అవినీతి సొమ్మును మాత్రం సంపాదించి తీరాల్సిందేనంటూ అధికారుల దుర్ర్పవర్తన దినదినానికి పెరిగిపోతుందన్నారు.వ్యవస్థల బాగు కోసం పనిచేయాలనే ఆలోచన లేని ప్రతి ఒక్కడు అధికార ముసుగులో వ్యసనపరులేనన్నారు.తాగుబోతు బ్యాచ్చీలను చేతుల్లోనికి తీసుకొని ఉద్యోగ ధర్మానికి అధికార ధర్మానికి విరుద్ధంగా చిల్లరగాళ్ల వేషాలు వేస్తున్న ప్రతి ఒక్కనికి ప్రభుత్వమే బుద్ధి చెప్పాలన్నారు.ప్రభుత్వం ప్రజాసేవలో ముందుకు సాగుతుంటే అధికారులు అవినీతి సంపాదనలో మునిగి తేలుతున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం జీతాలు చెల్లిస్తున్నది వ్యవస్థలని కాపాడుతూ వ్యవస్థలను బలోపేతం చేస్తూ వ్యవస్థలను బ్రతికిస్తూ ప్రభుత్వానికి గొప్ప పేరు తేవాలని ఆశిస్తుందన్నారు.వాటన్నిటికీ పూర్తి విరుద్ధంగా ప్రభుత్వ వ్యవస్తలను పూర్తిగా విధ్వంసం చేసే విధంగా అధికారుల ప్రవర్తన అధికారుల తీరు అధికారుల వ్యసనాలు అధికారుల అక్రమ సంపాదన అధికారుల దోచుకునుడు అధికారుల కుట్రలు,అధికారుల వేధింపులు,అధికారులు కొనసాగిస్తున్న అక్రమ దాడులు,ప్రభుత్వ వ్యవస్థలపై పగస్తులు దాడి చేస్తున్నట్లుగా ఉంటున్నాయన్నారు.

# ప్రజా అభీష్టం మేరకు పనిచేస్తున్నాం





**ప్రజాసేవకు పూర్తిగా కట్టుబడి ఉన్నాం**

**పేద ప్రజలకు అండగా నిలవడం కోసం సొంత నిధులను ఖర్చు చేస్తున్నాం**

**సమాజ మార్పు కోసం కలసి ముందడుగు వేస్తున్నాం**

**ప్రజా సంక్షేమ పథకాలను పాలకుర్తిలో పక్కాగా అమలుపరుస్తున్నాం**

**సమాజ శ్రేయస్సును కోరుకునే ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలి**

**పాలకుర్తి జై భీమ్ న్యూస్:-**

పాలకుర్తి ప్రజల ఆత్మవిశ్వాసానికి ఏమాత్రం తగ్గకుండా కష్టపడి పని చేస్తూ ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నామని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి తెలియజేశారు. శనివారం జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ బృందంతో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్వినీ రెడ్డి - ఝాన్సీ రెడ్డిని ఆత్మీయంగా కలిసి కొని ఘనంగా సన్మానిస్తూ శు భాకాంక్షలు తెలియజేశారు. దళిత, బహుజన హక్కుల కోసం అప్రతిహతంగా పోరాడుతున్న జై భీమ్ సంస్థల ఫౌండర్,ఛైర్మన్ డాక్టర్ బరిగెల శివ,పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్వినీ రెడ్డి టిపిసిసి వైస్ ప్రెసిడెంట్,పాలకుర్తి ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకొని రాజకీయపరంగా పలు ప్రాముఖ్యమైన అంశాలపై చర్చించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిస్థితులు,సంక్షేమ కార్యక్రమాలు,అట్టడుగు వర్గాల అభివృద్ధి,సమానత్వం కోసం బలమైన విధానాలపై లోతైన చర్చ జరిగింది,డాక్టర్ బరిగెల శివ గారి సామాజిక దృష్టి, మీడియా రంగంలో ఆయన చేస్తున్న విప్లవాత్మక కృషి పట్ల ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, ఝాన్సీరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. "సమాజంలో మార్పు తీసుకురావాలంటే జై భీమ్ వంటి శక్తివంతమైన ఉద్యమాలు అవసరం" అని వారు అభిప్రాయపడ్డారు. భవిష్యత్‌లో దళిత బహుజన వెనుకబడిన వర్గాల సాధికారత కోసం పరస్పర సహకారం కొనసాగించాలని,సమానత్వ సమాజం నిర్మాణం కోసం కలసి ముందడుగు వేయాలని ఈ భేటీలో నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల ప్రవీణ్, సాయి పటేల్, చింతపల్లి శ్రీనివాస్,మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మఖ్దూం భవన్‌కు సురవరం భౌతిక కాయం

**సురవరంకు దత్తాత్రేయ నివాళి**

**హైదరాబాద్,ఆగస్ట్23(జై భీమ్ న్యూస్):**

శుక్రవారం కన్నుమూసిన సీపీఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి (83) భౌతికకాయాన్ని ఆదివారం ఉదయం 9 గంటలకు గచ్చిబౌలిలోని కేర్ హాస్పిటల్ నుంచి మఖ్దూం భవన్‌కు తరలించనున్నట్లు- సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వెల్లడించారు. ప్రముఖులు, వివిధ పార్టీల నేతలు, ప్రజల సందర్శనార్థం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మఖ్దూం భవన్‌లో భౌతికకాయాన్ని ఉంచనున్నట్లు- తెలిపారు. అక్కడి నుంచి గాంధీ మెడికల్ కాలేజీ వరకు అంతిమ యాత్ర నిర్వహించనున్నట్లు- చెప్పారు. వైద్యవిద్యార్థుల పరిశోధన కోసం సాయంత్రం 5 గంటలకు సురవరం పార్థివ దేహాన్ని మెడికల్ కాలేజీకి అప్పగించనున్నట్లు- ఓ ప్రకటనలో తెలిపారు. ఇదిలావుంటే భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, లోక్‌సభ మాజీ సభ్యుడు సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల బండారు దత్తాత్రయ తీవ్ర సంతాపాన్ని తెలియజేసారు. సురవరం భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. విద్యార్థి నాయకునిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు ఎదిగిన సురవరం సుధాకర్ రెడ్డి చివరి వరకు నమ్మిన సిద్ధాంతం కోసం అవిశ్రాంత పోరాటం చేశారని దత్తాత్రేయ కొనియాడారు. నల్గొండ లోక్‌సభ సభ్యునిగా పార్లమెంటు-లో చురు-కై-న పాత్ర పోషించి అనేక ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించారన్నారు. లోతైన జ్ఞానమున్న నాయకులని, నీతి నిజాయితీకి మారుపేరని పేర్కొన్నారు. సిద్ధాంత వైరుధ్యం ఉన్నప్పటికీ సురవరం సుధాకర్ రెడ్డి విమర్శలు సున్నితంగా చేసేవారని, అనేక విషయాలపై తనతో చర్చించి సమాధానం కూడా సూచించేవారని గుర్తుచేసుకున్నారు. తాను ఆహ్వానించినప్పుడు అనేక సార్లు 'అలై బలై' కార్యక్రమంలో పాలొన్నారన్నారు. మంచి మిత్రుడిని కోల్పోయానని చెప్పారు. ఆయన ఆత్మకు శాంతిని చేకూర్చాలని.. కష్ట సమయాన ఈ బాధను తట్టు-కోవాలని... కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు- దత్తాత్రేయ పేర్కొన్నారు.

# ఓట్ చోరీపై రాష్ట్రంలోనూ నిరసనలు

మొదటి పేజీ తరువాయి



మద్దతిద్దామని పిలుపునిచ్చారు. రాహులం చేస్తున్న ఆందోళనకు మద్దతుగా రాష్ట్రంలోనూ ఆందోళనలునిర్వహించాలని నిర్ణయించారు. ఇకపోతే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించిన నేతలు.. పార్టీపరంగా బీసీలకు 42 శాతం టికెట్లు- ఇవ్వాలని నిర్ణయించారు. శనివారం సాయంత్రం గాంధీభవన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ- సమావేశంలో పలు అంశాలపై నేతలు చర్చించారు. రాష్ట్రస్థాయిలో పెండింగ్‌లో ఉన్న కమిటీల నిర్మాణంపై చర్చించారు. ఏఐసీసీ పిలుపు మేరకు ఓట్ చోరీ, గద్దీ ఛోడ్ ఉద్యమం చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన లోగోను ఆవిష్కరించారు. యూరియా కొరతపై భారత రాష్ట్ర సమితి, భాజపా చేస్తున్న రాజకీయాలు కూడా నేతల మధ్య చర్చకు వచ్చినట్టు- సమాచారం. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా కేసీఆర్ చట్టం తెచ్చారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ అడ్డంకిని తొలగించడానికి ఆర్డినెన్స్ తెచ్చామని పీఏసీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. కేసీఆర్ తెచ్చిన చట్టాన్ని సవరించడానికి ఆర్డినెన్సు తెచ్చామని.. దాన్ని గవర్నర్ కేంద్రానికి పంపారని తెలిపారు. ఎట్టిపరిస్థితుల్లో బీసీలకు మేలు జరగాల్సిందేనని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట నిలబడాలన్న సీఎం రేవంత్.. కేసీఆర్ తెచ్చిన చట్టం ప్రకారం బీసీలకు ఒక్క శాతం రిజర్వేషన్ కూడా రాదన్నారు. 90 రోజులలో రాష్ట్రపతి బిల్లులను ఆమోదించాలన్న అంశంపైన సుప్రీం కోర్టులో మన రాష్ట్ర వాదనలు వినిపించడం కోసం ఇద్దరు న్యాయవాదులను నియమించామని సీఎం చెప్పారు. అందులోనే రాష్ట్రపతి దగ్గర ఉన్న మన బీసీ బిల్లు అంశం ప్రస్తావనకు వస్తుందని చెప్పారు. విడిగా సుప్రీం కోర్టుకు వెళ్తే కేసు లిస్ట్ కావడానికి చాల సమయం పడుతుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి యూరియా కొరత పైన డ్రామాలు ఆడుతున్నాయని సీఎం విమర్శించారు. యూరియా ఇచ్చే పార్టీకే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇస్తానని కేటిఆర్ అనడంలోనే వాళ్ల తీరు అర్థం అవుతుందని సీఎం ఎద్దేవా చేశారు. యూరియా కోసం నాలుగు సార్లు కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, అనుప్రియా పటేల్ ను కలిశానని.. యూరియా పంపిణీ పైన క్షేత్రస్థాయిలో మానిటరింగ్ ను పెంచాలని సీఎం అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, టీ-పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నేతలు వీహెచ్, జానారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మంచి చేస్తుంటేనే అడ్డుపడడం సహజం

**మూసీ పునరుద్ధరణలో వెనక్కి పోము**

**మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ**

**హైదరాబాద్,ఆగస్ట్23(జై భీమ్ న్యూస్):**

సాధారణంగానే ఏదైనా మంచి పని చేసేటప్పుడు కొందరూ కావాలనే అడ్డుపడుతుంటారని మూసీ విషయంలోనూ ఇదే జరుగుతోందని, భావి తరాల కోసం నీటి వనరుల పరిరక్షణలో ఇతర రాష్ట్రాలకు తెలంగాణను రోల్ మోడల్ గా నిలుపుతామని మంత్రి శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టౌన్ ప్లానర్స్ ఇండియా తెలంగాణ స్టేట్ రీజినల్ ఛాప్టర్ ఆధ్వర్యంలో శనివారం బంజారాహిల్స్ లోని పార్క్ హయాత్ హోటల్ లో 'పాలసీస్ అండ్ స్ట్రాటజీస్ టూవార్డ్స్ బయోఫిలిక్ అర్బనిజం' అనే అంశంపై ఏర్పాటు- చేసిన సౌత్ జోన్ కాన్ఫరెన్స్ ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరాల అభివృద్ధికి సరైన ప్రణాళికే పునాది అని అన్నారు. పర్యావరణం, సుస్థిరత లేకుండా ఆర్థికాభివృద్ధి సాధ్యం కాదన్నారు. భవనాలను నిర్మించడమే అభివృద్ధి కాదని, ప్రస్తుత పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణతో కూడిన వృద్ధి ఆవశ్యకమన్నారు. ఆర్థిక భవిష్యత్తుకు పట్టణ ప్రణాళికే పునాది అని నొక్కి చెప్పారు. మనం రూపొందించే ప్రతి విధానం, కాపాడే ప్రతి అడవి, పునరుద్ధరించే ప్రతి నది, సృష్టించే ప్రతి జీవనోపాధి - ఇవన్నీ తరాల మధ్య న్యాయానికి సంకేతాలని వివరించారు. పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం అభివృద్ధి, కార్బన్ - న్యూట్రల్ గ్రోత్, జల సంరక్షణ, సుస్థిర రవాణాలో తెలంగాణ అవలంభిస్తున్న విధానాలు, తీసుకున్న చర్యలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకుంటే సుస్థిరాభివృద్ధితో కూడిన నగరాలను అభివృద్ధి చేయొచ్చన్నారు. వాతావరణ మార్పులు, పట్టణ వరదలు, పర్యావరణ కాలుష్యం, భూగర్భ జలాల తరుగుదల, పట్టణీకరణ, తరిగిపోతున్న పచ్చదనం తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని నగర ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీ-పీఐ ప్రెసిడెంట్ ఎన్ కే పటేల్, సెక్రటరీ జనరల్ కుల్ శ్రేష్ఠ, కో-ఆర్డినేటర్(-టెక్నో అడ్మిన్) ప్రదీప్ కుమార్, ఐటీ-పీఐ - తెలంగాణ రీజినల్ ఛాప్టర్ ఛైర్మన్ ఎస్.దేవేందర్ రెడ్డి, కార్యదర్శి కె.మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాఖండ్‌లో మరోమారు వరదలు

**డెహ్రాడూన్:** ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు, వరదల పరిస్థితి కొనసాగుతోంది. చమోలి జిల్లాలోని థరాలి పట్టణంలో భారీ వర్షంతో తలెత్తిన వరదల దుర్ఘటనల్లో ఓ యువతి మృతి చెందింది. మరో వ్యక్తి జాడ తెలియకుండా పోయింది. ఈ జిల్లాలో ఇప్పటి పరిస్థితి గురించి అధికారులు శనివారం ప్రకటన వెలువరించారు. భారీ వర్షంతో ఈ పట్టణం అతలాకుతలం అయింది. అనేక చోట్ల ఇళ్ల వద్ద భారీ స్థాయిలో బురద మేటలు వచ్చి చేరాయి. అనేక మార్కెట్‌లలో అడుగుతీసి అడుగు వేయడానికి వీల్లేకుండా ఉంది. ప్రజలు ఎక్కడికక్కడ బందీ పరిస్థితిని ఎదుర్కొన్నారు.పూర్తి స్థాయిలో సహాయక చర్యలు చేపట్టినట్లు- రాష్ట్ర విపత్కర పరిస్థితుల నిర్వహణ కేంద్రం తెలిపింది. వరద కాలువ తున్ని గధేర పొంగిపొర్లుతూ సమీపంలోని పిందార్ నదిలో ఉధృత రీతిలో చేరుకునే క్రమంలో మధ్యలోని అనేక ప్రాంతాలు జలమయం అయ్యాయి. దారి పొడవునా అనేక వాహనాలు బురదలో కూరుకుపొయ్యాయి. ఓ ప్రాంతంలో జరిగి,న దుర్ఘటనలో ఓ మహిళ మృతి చెందింది. వరదల తీవ్రతకు ఓ వ్యక్తి కొట్టు-కుపోయాడు. ఇప్పటికీ అనేక చోట్ల పలువురి ఆచూకి లేకుండా పోయింది. పరిస్థితిపై ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి స్పందించారు. మహిళ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. సహాయక చర్యలకు ఆదేశించారు.

## సంపాదకీయం

# నిస్వార్థ రాజకీయ నేత సురవరం !

రాజకీయాల్లో స్వార్థపరులే తప్ప నిస్వార్థపరులు ఉండరు... అన్న కాలంలో నేనున్నానని చెప్పుకునే ఉదాత్త లక్షణాలు కలిగిన నేత సురవరం సుధాకర్ రెడ్డి. ఆజన్మాంతం సామాన్యుడిగా ఉంటూ..అసామాన్య రాజకీయ ప్రతిభను ప్రదర్శించిన వ్యక్తి సురవరం. ఆయన తెలుగువాడు కావడం మనమంతా గర్వించాలి. కమ్యూనిస్టు రాజకీయాల్లో ఉంటూనే దేశ రాజకీయాల్లో ప్రభావశీలమైన పాత్రపోషించారు. కమ్యూనిస్టులు ఏకం కావాలన్న ఆయన కోరిక మాత్రం తీరకుండానే పోయారు. పుట్టినవారు గిట్టక మానరు...అయితే జీవించినంత కాలం ఏం సాధించామన్నది ముఖ్యం. అదే సురవరంలో మనం చూస్తాం. ఎప్పుడూ ప్రజల గొడవతోనే ఆయన జీవితం ముడిపడి ఉండేది. తెలంగాన కమ్యూనిస్టు దిగ్గజాలలో గతేడాది సీతారాం ఏచూరిని కోల్పోయాం. ఏడాదిలోపే ఇప్పుడు సురవరంను కోల్పోయాం. జాతీయ రాజకీయాల్లో తెలుగువారు కనుమరుగు అవుతున్నారు. గట్టిగా నిలబడే నేతలు లేకుండా పోతున్నారు. ఈ క్రమంలో సురవం వృద్ధాప్య కారణాలతో మనలను వీడిపోయారు. ఆయన రాజకీయాల్లో అజాతశత్రువు... అంతకు మించి నిస్వార్థ రాజకీయ నేత. పీడిత,తాడిత వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన తెలంగాణ ముద్దుబిడ్డ... చెప్పాలంటే అరుదైన మట్టిమనిషి. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ప్రధాన కార్యదర్శిగా సురవరం సుధాకర్ రెడ్డి తనవంతుగా దేశానికి ఋషిలా పనిచేశారు. సమస్యలు ఎక్కడున్నా వాటికోసం పోరాడేందుకు ఎప్పుడూ ముందుండే వారు. సమస్యలపై ఎంత గట్టిగా పోరాడేవారో ఆయన అంతకుమంచి సౌమ్యుడు. ఆయన సౌమ్యత్వానికి, పోరాటానికి పొంతన ఉండేది కాదు. కానీ జన్మతః వచ్చిన మృదు స్వభావం కారణంగా ఆయన అజాత శతృవు అయ్యారేమో అనిపిస్తుంది. ఎందుకంటే సురవరం అంటే నచ్చని నేత ఉండేవాడు కాదు. ఆయన మాట్లాడినంత సేపు ఇంకా మాట్లాడాలనిపిస్తుందని అనేవారు. సాదాసీదాగా ఉంటూ జాతీయరాజకీయాల్లో చెలామణి కావడం కష్టం. కానీ అది సాధ్యమని రుజువు చేసిన దిగ్గజనేత సురవం. తెలంగాణ వైతాళికుడు, గోల్కొండ పత్రిక వ్యవస్థాపకుడు సురవరం ప్రతాపరెడ్డి తమ్ముడు వెంకటరామిరెడ్డి కుమారుడు సుధాకర్‌రెడ్డి. అందుకేనేమో అటు తండ్రి, ఇటు పెదనాన్న వారసత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్నారు. ఒకవైపు పెదనాన్న సాంస్కృతిక ఉద్యమ ఆదర్శాలను, మరోవైపు తండ్రి స్వాతంత్య్ర పోరాట స్ఫూర్తిని పుణికిపుచ్చుకున్న సుధాకర్‌రెడ్డి... చిన్నవయసులోనే సమస్యలపై పోరుబాట పట్టిన తీరు అమోఘం. చిరు ప్రాయంలోనే ఆయన మెదడులో నాటుకున్న పోరాటస్ఫూర్తికి అది నిదర్శనంగా చూడాలి. కర్నూలులో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సమయంలో బ్లాక్‌బోర్డు, చాక్‌పీస్ వంటి కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంపై నిరసన చేపట్టారు. అది ఉద్యమంగా రూపుదిద్దుకొని నగరంలోని మిగతా విద్యాలయాలకు వ్యాపించింది. విద్యార్థి దశలోనే సమస్యలపై శంఖారావం పూరించడం యనకు అక్కడితోఏ అబ్బంది.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి జాతీయ స్థాయి నేతగా సురవరం ఎదిగారు. దివంగత జైపాల్ రెడ్డితో పాటు ఆయన కూడా కమ్యూనిస్టు ఉద్యమంలో రాటుదేలారు. ఎన్నో వామపక్ష ఉద్యమాలు, ఎన్నో ప్రజా పోరాటాల్లో పాలు పంచుకున్నారు. రెండుసార్లు నల్గొండ పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన సురవరం సుధాకర్ రెడ్డి దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకుడని చెప్పక తప్పదు. ఆచన చేసిన పోరాటలు,ప్రజా ఉద్యమాల పట్ల ఉన్న నిబద్ధత కారణంగా ప్రజానేతగా సురవరం గొప్ప పేరు సంపాదించుకున్నారు. పీడిత వర్గాల అభ్యున్నతి కోసం జీవితకాలం కృషి చేశారు. తెలంగాణ మట్టి బిడ్డగా, మార్క్సిస్టు ప్రజానేతగా గొప్ప పేరు సంపాదించుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయనది విడదీయరాని అనుబంధం. ఏఐఎస్‌ఎఫ్ నుంచి ప్రారంభమైన ఆయన ప్రస్థానం సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు సాగింది. 2012 నుంచి 2019వరకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పదవిలో కొనసాగారు. మూడు దఫాలుగా ఆయన జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. 2000 సంవత్సరంలో విద్యుత్ బిల్లుల పెంపునకు వ్యతిరేకంగా వామపక్షాలు చేసిన పోరాటంలో సురవరం సుధాకర్ రెడ్డి ముఖ్యపాత్ర పోషించారు. చంద్రరాజేశ్వరరావు తరువాత జాతీయ ప్రధానకార్యదర్శిగా ఎన్నికైన రెండో తెలుగు వ్యక్తిగా సురవరం నిలిచారు. 1960లో ఏఐఎస్‌ఎఫ్ కర్నూలు పట్టణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆతర్వాత కర్నూలు జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. 1962లో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యా లయం కోసం ఏర్పాటు చేసిన సమ్మెకు కమిటీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ కమిటీ- 62రోజుల పాటు- చేసిన సమ్మెకు నాయకత్వం వహించారు. అనంతరం కర్నూలులోని కళాశాల విద్యార్థుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1965లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్‌ఎల్‌బీ చదువుతున్న సమయంలో జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికల్లో కళాశాల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ఫలితాల అనంతరం ఏఐఎస్‌ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాధ్యతలను సురవరానికి అప్పగించారు. 1966లో ఏఐఎస్‌ఎఫ్ జాతీయ ప్రధానకార్యదర్శి అయ్యారు. దీంతో ఆయన దిల్లీకి మకాం మార్చారు. 1969లో రెండోసారి ప్రధాన కార్యదర్శిగా తిరిగి ఎన్నికయ్యారు. 1970లో ఏఐఎస్‌ఎఫ్, 1972లో ఏఐవైఎఫ్‌నకు జాతీయ అధ్యక్షుడయ్యారు. 1971లో కేరళలోని కొచ్చిన్‌లో జరిగిన సీపీఐ 9వ నేషనల్ కౌన్సిల్ సమావేశాల్లో జాతీయ కమిటీ- సభ్యుడయ్యారు. 1974లో తిరిగి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన సురవరం ఆనాటి నుంచి 1984 వరకు సీపీఐ ఉమ్మడి ఏపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేశారు. 1985, 90లో కొల్లాపూర్ అసెంబ్లీ నుంచి సురవరం సుధాకర్ రెడ్డి పోటీ- చేసి ఓటమి చవిచూశారు. 1994లో కర్నూలులోని డోన్‌లో ముఖ్యమంత్రి విజయభాస్కర్‌రెడ్డిపై పోటీచేసి ఓడిపోయారు. 1998లో ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఇలా ఒక్కో మెట్టు ఎక్కినా, ఒదిగే ఉన్నారు. ఇంతటి ఉన్నత లక్షణాలు, ఉదాత్త ఆశయాలు కలిగిన సురవరం మనవాడు కావడం మన అదృష్టం.

# అమెరికాలో ఘోరరోడ్డు ప్రమాదం

**ఐదుగురు యాత్రికుల దుర్మరణం**

**న్యూయార్క్,ఆగస్ట్ 23(జై భీమ్ న్యూస్):**

అమెరికాలోని న్యూయార్క్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పెంబ్రోక్ శివారులో యాత్రికుల బస్సు బోల్తాపడడంతో ఐదుగురు దుర్మరణం చెందారు. పలువురు గాయపడడంతో హెలికాప్టర్లలో వారిని ఆస్పత్రికి తరలించారు. 50 మంది బస్సులో నయాగారా నుంచి న్యూయార్క్‌కు వెళ్తుండగా అదుపు తప్పి బోల్తాపడింది. ప్రయాణికులు సీటు- బెల్ట్ ధరించకపోవడంతో త్వరగా బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. భారత్, చైనా, ఫిలిప్పీన్స్‌కు చెందిన యాత్రికులు నయాగారా జలపాతం అందాలను వీక్షించి వస్తుండగా ఈ ప్రమాదం చోటు-చేసుకుంది. భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో క్రేన్ సహాయంతో వాహనాన్ని పక్కకు తొలగించారు. ఈ ఘటన న్యూయార్క్ గవర్నర్ క్యాథీ హోచుల్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

# ధర్మస్థల వ్యవహారం అంతా ఉత్తిదే

**అబద్దాలతో బురిడీ కొట్టించిన ముసుగు వ్యక్తి**
**తవ్వకాలతో పోలీసులను పరుగెత్తించిన భీమా**
**అబద్ధమనిచెప్పడంతో అరెస్ట్ చేసిన సిట్**

**బెంగళూరు,ఆగస్ట్23(జై భీమ్ న్యూస్):**

ధర్మస్థల వ్యవహారం అంతా తూచ్ .. అన్నట్లుగా తయరయ్యింది. కర్ణాటకలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మస్థల సామూహిక మృతదేహాలు ఖననం కేసు కీలక మలుపు తిరిగింది. వందలాది మృతదేహాలను స్వయంగా తన చేత్తోనే ఖననం చేశానని ఫిర్యాదు చేసిన మాస్క్ మ్యాన్ భీమా అసలు రంగు బయటపడింది. పారిశుద్ధ్య కార్మికుడు ఇన్నాళ్లూ చేసిన ఆరోపణలు బూటకమేనని సిట్ అధికారుల దర్యాప్తులో తేలింది. తప్పుడు సమాచారం ఇచ్చి ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదోవ పట్టించిన మాస్క్ మ్యాన్‌ను సిట్ అధికారులు అరెస్టు చేశారు. ధర్మస్థల ఆలయ పరిసరాల్లో సుమారు 100కు పైగా మృతదేహాలను ఖననం చేశానంటూ భీమా 15 రోజులుగా ఆడుతున్న నాటకానికి సిట్ బృందం తెరదించింది. మాయమాటలతో వ్యవస్థను నమ్మించి విచారణలో పదేపదే తన వాదనలు మార్చిన భీమా చివరకి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడు. దీంతో ప్రణబ్ మహంతి నేతృత్వంలోని సిట్ బృందం పారిశుద్ధ్య కార్మికుడు భీమాను అదుపులోకి తీసుకుంది. ఇంత డ్రామా ఆడటానికి కారణాలేంటని రాబట్టేందుకు సిట్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. విచారణ అనంతరం భీమాను కోర్టులో హాజరు పరచనున్నారు. ఈ కేసులో మరో కీలక వ్యక్తి అయిన బెంగళూరుకు చెందిన సుజాత భట్‌పైనా విచారణ కొనసాగుతోంది. ఆమె, తన కుమార్తె అనన్య భట్ 2003లో ధర్మస్థలలో అదృశ్యమైందని ఫిర్యాదు చేసింది. కానీ, తాజాగా ఆమె ఆ ఆరోపణలను తిరస్కరించింది. దీంతో సుజాతను కూడా పోలీసులు అదుపులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ధర్మస్థల శైవ క్షేత్రంలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేసిన భీమా అనే వ్యక్తి కొన్నాళ్ల క్రితం సంచలన ఆరోపణలు చేశాడు. 1995 నుండి 2014 మధ్య లైంగిక వేధింపులకు గురై హత్య చేయబడ్డ 100కు పైగా మహిళలు, పిల్లల మృతదేహాలను తాను పూడ్చిపెట్టానని.. 2014లో తమ కుటుంబంలోని ఓ యువతిని లైంగికంగా వేధించి హత్య చేశారని పోలీసులకు ఫిర్యాదు చేయడం దేశ వ్యాప్తంగా కలకలం చెలరేగింది. పశ్చాతాపం వెంటాడుతుండటంతోనే ఈ ఫిర్యాదు చేసినట్లు- భీమా వివరణ ఇచ్చుకున్నాడు. దీంతో ప్రభుత్వం దర్యాప్తు కోసం ప్రణబ్ మహంతి నేతృత్వంలోని సిట్ బృందాన్ని రంగంలోకి దింపింది. భీమా చెప్పిన ప్రకారం పలు చోట్ల సిట్ అధికారులు తవ్వకాలు జరిపారు. కేవలం రెండు ప్రదేశాల్లోనే కొన్ని ఎముకలు కనిపించాయి. స్పష్టమైన ఆధారాలు లభించకపోవడంతో సిట్ అధికారులకు ఫిర్యాదుదారుడైన భీమా ఆరోపణలపై అనుమానం రేకెత్తింది. దీంతో లోతుగా దర్యాప్తు నిర్వహించగా ఆశ్చర్యకరమైన నిజాలు వెల్లడయ్యాయి. విచారణలో భీమా కూడా మాట మార్చాడు. వేరెవరో ఒక పుర్రె ఇచ్చి పోలీసులకు ఇమ్మన్నారని.. కోర్టులో పిటిషన్ కూడా వారే వేయించారని.. నేను 2014 నుంచి తమిళనాడులోనే ఉన్నానని అతడు పేర్కొనడంతో సిట్ అధికారులకు దిమ్మతిరిగిపోయింది. దీంతో ఇదంతా డ్రామాగా గుర్తించి భీమాను అరెస్టు చేశారు. అతడు అబద్ధాలు చెప్పి, ప్రజలను తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై ఇప్పటికే అతడు మాట మార్చిన సంగతి తెలిసిందే. తప్పుడు సమాచారంతో ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదారి పట్టించాడన్న అభియోగాలపై భీమాను ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నిన్న రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు సిట్ ప్రధాన అధికారి ప్రణబ్ మొహంతీ అతడిని విచారించారు. మాయమాటలతో మొత్తం వ్యవస్థను నమ్మించి చివరికి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడని ఈ దర్యాప్తులో విచారణ బృందం గుర్తించింది. దీంతో అతడిని అరెస్టు చేసింది. దక్షిణ కన్నడ జిల్లాలో ధర్మస్థల ప్రముఖ శైవ క్షేత్రం. కర్ణాటక ప్రజలతో పాటు- పొరుగు రాష్ట్రాల నుంచీ ఇక్కడికి భారీగా వస్తుంటారు. గతంలో అక్కడ పనిచేసి వెళ్లిపోయిన ఓ పారిశుద్ధ్య కార్మికుడు.. ఇటీవల సంచలన ఆరోపణలు చేయడంతో దేశమంతా ఉలిక్కిపడింది. ఇకపోతే ధర్మస్థల పుణ్యక్షేత్రంపై అనవసర ఆరోఫలు చేయడం తగదని బీజేపీ నాయకులు శుక్రవారం నగరంలో ర్యాలీ చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి నేతృత్వంలో నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. ఒక మతిస్థిమితం లేని వ్యక్తి, అదీ ఎవరోడబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తుల మాటల ఆధారంగా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు- చేయడం సిగ్గుచేటని సీఎంపై నిప్పులు చెరిగారు. హిందుత్వాన్ని దెబ్బతీసే విధంగా కొందరు వ్యక్తులు కావాలనే ధర్మస్థలపై నిందలు వేశారని అన్నారు.

# ప్రధాని మోడీపై తేజస్వీ అభ్యంతరకర పోస్ట్

## మహారాష్ట్ర, యూపిల్లో కేసులు నమోదు

**న్యూఢిల్లీ,ఆగస్ట్ 23(జై భీమ్ న్యూస్) :**

బిహార్ మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌పై మహారాష్ట్రలోని గడ్చిరోలీ జిల్లాలో కేసు నమోదైంది. ప్రధాని మోదీపై సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టు పెట్టారంటూ స్థానిక ఎమ్మెల్యే ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. గడ్చిరోలీ ఎమ్మెల్యే మిలింద్ నరోటే ఫిర్యాదు చేసినట్లు- సీనియర్ పోలీసు అధికారి ఒకరు పేర్కొన్నారు. ప్రధాని బిహార్ పర్యటన నేపథ్యంలో తేజస్వి యాదవ్ అభ్యంతరకర పోస్టు పెట్టారని నరోటే ఫిర్యాదు చేసినట్టు- తెలిపారు. ఎమ్మెల్యే నరోటే ఫిర్యాదు మేరకు పోలీసులు తేజస్వి యాదవ్‌పై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ల మేరకు వర్గాల మధ్య శత్రుత్వాన్ని రెచ్చగొట్టడం, పరువుకు భంగం కలిగించడం, శాంతికి విఘాతం కలిగించే ఉద్దేశంతో అవమానించడం కింద కేసు నమోదు చేశారు. ఇదిలా ఉంటే యూపీలో కూడా తేజస్విపై కేసు నమోదైంది. షాజహాన్‌పూర్ బీజేపీ మెట్రోపాలిటన్ అధ్యక్షురాలు శిల్పి గుప్తా ఫిర్యాదు మేరకు ఆయనపై బజార్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. సోషల్ మీడియాలో తేజస్వి అభ్యంతరకర పోస్టు పెట్టారని శిల్పి గుప్తా తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇక బిహార్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ.. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలనపై మండిపడ్డారు. వారి పాలనను చీకటి యుగంగా అభివర్ణించారు. విద్య, ఉపాధి లేక ఎన్నో తరాలు ఉన్న ఊరిని వదులుకొని పొరుగు ప్రాంతాలకు వలసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిహార్‌ను ఆర్జేడీ కేవలం తన ఓటు- బ్యాంకుగా మార్చుకుందని మండిపడ్డారు యావత్ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారని ప్రధాని అన్నారు. ప్రధాని ఆరోపణలపై తేజస్వి ప్రతి విమర్శలు చేశారు. గయాలో ప్రధాని అసత్యాలు పలికారని అన్నారు. ప్రజలు మాత్రం వీటిని నమ్మరని తేల్చి చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వ పాలన వివరాలను కూడా చెప్పాలని సవాలు విసిరారు.

# అమెరికా సుంకాల వ్యవహారం

**పోస్టల్ శాఖపై తీవ్ర ప్రభావం**
**అమెరికాకు పోస్టల్ కన్‌సైన్‌మెంట్ల నిలిపివేత**

న్యూఢిల్లీ,ఆగస్ట్23(జై భీమ్ న్యూస్): అమెరికాకు అన్నిరకాల పోస్టల్ సేవలను భారత్ నిలిపివేసింది. అయితే ఇది తాత్కాలికమేనని పోస్టల్ విభాగం వెల్లడించింది. కొన్ని మినహాయింపులతో భారత్ అమెరికాకు తమ పోస్టల్ సేవలను తాత్కాలికంగా నిలిపివేసింది. భారత్‌పై పలు రకాల సుంకాల విధింపుల ఆదేశాలను అమెరికా ఈ నెల 29వ తేదీ నుంచి అమలులోకి తీసుకువస్తోంది. ఈ క్రమంలోనే 800 డాలర్ల వరకూ విలువ చేసే సరుకులపై ఇప్పుడు ఉన్న డ్యూటీ- ఫ్రీ మినిమ్స్ రద్దుకు కూడా అమెరికా నిర్ణయించింది. ఈ క్రమంలో పోస్టల్ సర్వీసెస్‌ను భారతదేశం నిలిపివేసింది. ఈ మేరకు భారత పోస్టల్ విభాగం శనివారం అధికారిక ప్రకటన వెలువరించింది. 100 డాలర్ల వరకూ విలువచేసే లెటర్స్, డాక్యుమెంట్లు- , కానుకలు తప్పితే మిగిలినవి ఏవీ కూడా ఇక అమెరికాకు పోస్టు ద్వారా వెళ్లేందుకు వీలుండదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల మోత మోగిస్తున్నారు. మిత్రదేశం భారత్‌ను వదల్లేదు. రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు అదనపు సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఆగస్టు 27 నుంచి 50శాతం సుంకాలు అమల్లోకి రానున్న నేపథ్యంలో.. వీటి గడువును ట్రంప్ పొడిగిస్తారని తాను ఆశించడం లేదని వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నరావో ఇప్పటికే పేర్కొన్నారు. గతంలో ట్రంప్ ప్రకటించినట్లు-గా వచ్చే వారం కొత్త టారిఫ్ అమల్లోకి వచ్చే అవకాశం ఉందన్నారు. అయితే ఈ సుంకాల వసూళ్లకు సంబంధించి యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ వద్ద కచ్చితమైన మార్గదర్శకాలు లేవు. ఈ అనిశ్చితి నేపథ్యంలో ఆగస్టు 25 తర్వాత అమెరికాకు వచ్చే పోస్టల్ కన్‌సైన్‌మెంట్లను స్వీకరించలేమని విమానయాన సంస్థలు పేర్కొన్నాయి. దీంతో యూఎస్‌కు పంపే పోస్టల్ పార్శిళ్ల బుకింగ్‌లను డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్ తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ నెలాఖరులో అమల్లోకి వచ్చే కస్టమ్ నిబంధనల కారణంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. ఆగస్టు 25 నుంచి ఈ సేవలు నిలిచిపోనున్నాయి.జులై 30న అమెరికా యంత్రాంగం జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం.. 800 డాలర్ల విలువైన వస్తువులపై ఉన్న పన్ను మినహాయింపులను ఉపసంహరించుకుంది. ఫలితంగా అమెరికాకు వెళ్లే అన్ని పోస్టల్ సర్వీసులకు వాటి విలువతో సంబంధం లేకుండా సుంకాలకు లోబడి ఉంటాయని అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే తాజా ప్రకటన వచ్చింది. 100 డాలర్ల విలువైన గిఫ్ట్ ఐటెమ్స్, లేఖలు, దస్త్రాలకు మాత్రం సుంకాల నుంచి మినహాయింపు కొనసాగుతోంది. ఇప్పటికే బుకింగ్ పూర్తిచేసినవారికి రీఫండ్ సౌలభ్యం ఉంది. అలాగే సేవల పునరుద్ధరణకు కృషి చేస్తున్నామని వెల్లడించింది.

# మీకు సమస్య ఉంటే మా ఉత్పత్తులు కొనకండి

**పాక్, అమెరికాల బంధంపైనా కామెంట్స్**
**ట్రంప్ సుంకాలపై జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు**
**ఢిల్లీలో జరిగిన సదస్సులో పాల్గొన్న జైశంకర్**

**న్యూఢిల్లీ,ఆగస్ట్23(జై భీమ్ న్యూస్):**

రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దంటూ భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలు విధించడంపై భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఘాటుగా స్పందించారు. భారత్ నుంచి చమురు, రిఫైన్డ్ ఉత్పత్తులు కొనుగోలుపై ఏదైనా సమస్యలు ఉంటే ఇక్కడి ఉత్పత్తులు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. వ్యాపార అజెండాతో సాగుతున్న అమెరికా యంత్రాంగానికి మద్దతిస్తున్న కొన్ని దేశాలు ఇతరులపై నిందలు వేసే ప్రయత్నాలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. ప్రస్తుత అమెరికా అధ్యక్షుడిలా విదేశాంగ విధానాన్ని ఇంత బహిరంగంగా నిర్వహించిన ఏ అధ్యక్షుడిని గతంలో చూడలేదన్నారు. వాణిజ్య అంశాలతో పాటు- వాణిజ్యేతర వ్యవహారాలకు టారిఫ్‌లు వినియోగిస్తుండటం కొత్తగా ఉందని ఉన్నారు. ఒక్క భారత్‌తోనే కాకుండా ప్రపంచంలోని చాలా దేశాలతో ఆయన డీల్ చేస్తున్న విధానం ఇలాగే ఉందన్నారు. వాణిజ్య సుంకాలను 50 శాతానికి పెంచుతున్నట్టు- ట్రంప్ ప్రకటించడానికి ముందు రష్యా చమురు అంశం గురించి అమెరికాతో తామెలాంటి చర్చలు జరపలేదని ఎనకానిక్ -టైమ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో జైశంకర్ తెలిపారు. భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని చెప్పారు. భారత్‌తో ఘర్షణపూరిత వాతావరణాన్ని కొనసాగిస్తున్న వేళ.. పాకిస్థాన్-అమెరికా మధ్య స్నేహం ఇటీవల పెరుగుతున్నట్లు- కనిపిస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రెండు దేశాల సంబంధాలపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ రెండు దేశాలకూ ఓ చరిత్ర ఉందని, గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదేనన్నారు. ఈ సందర్భంగా ఒసామా బిన్ లాడెన్‌ను హతమార్చిన ఘటనను ఉటంకిస్తూ.. అమెరికా సైన్యం అబోటాబాద్‌లో జరిపిన ఆపరేషన్‌ను గుర్తుచేశారు. ఆ రెండు దేశాలకు పరస్పర చరిత్ర ఉంది. అంతేకాదు.. గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదే. ఇటువంటివి మనం చూడటం కొత్తమీ కాదు. ఇదే అమెరికా సైన్యం అబోటాబాద్ వెళ్లి ఎవర్ని గుర్తించిందో మనందరికీ తెలుసు‘ అని జైశంకర్ పేర్కొన్నారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై సెప్టెంబర్ 11నాటి దాడికి సూత్రధారి బిన్ లాడెన్‌ను అమెరికా మట్టుపెట్టిన విషయాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. పలు దేశాల సైన్యాలు ఏవిధంగా పని చేస్తున్నాయనే విషయంపై జైశంకర్ మాట్లాడుతూ.. కొన్ని దేశాలు అవకాశవాద రాజకీయాలపై దృష్టి పెట్టినప్పుడు.. అవి అలా చేస్తూనే ఉంటాయి. అందులో కొన్ని వ్యూహాత్మకంగా లేదా ఇతర ప్రయోజనాల కోసం ఉండవచ్చని అన్నారు. ఇలాంటివి చూస్తున్నప్పుడు అమెరికాతో మనకు ఉన్న బలమైన సంబంధాలు ఏంటీ- ఏవి ముఖ్యమైనవనే అంశాలపైనా భారత్ దృష్టి సారిస్తుందన్నారు. మరోవైపు అమెరికా కోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల అంగీకరించిన విషయం తెలిసిందే. పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు- తాము చెత్త పనులన్నీ చేస్తున్నామని అన్నారు. దానివల్ల చాలా ఇబ్బందులు పడ్డామని, చివరకు అది పొరబాటు- అని అర్థమైందన్నారు. ఈ క్రమంలోనే పాక్ సైన్యాధికారి ఇటీ-వల రెండుసార్లు వాషింగ్టన్‌లో పర్యటించడం, తదనంతరం ట్రంప్ యంత్రాంగం పాక్‌పై సానుకూల ధోరణి అవలంబించడం ఆ రెండు దేశాల సాన్నిహిత్యాన్ని స్పష్టం చేస్తోంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# దీన్ దయాల్ నగర్ ప్రజలకు ఇంటి నెంబర్ రెవెన్యూ పట్టా ఇవ్వాలి




**జై భీమ్ న్యూస్, వరంగల్**

31వ డివిజన్‌లో నీ దీన్ దయాల్ నగర్ ప్రజలకు ఇంటి నంబర్ క్రమబద్ధీకరణ మరియు వ్యక్తిగతరెవెన్యూ పట్టా సర్టిఫికెట్ ఇవ్వాలి సి.పి.ఎం జిల్లా కమిటీ డిమాండ్ ఈరోజు 31వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలకు ఇంటి నెంబర్, రెవెన్యూ పట్టా సర్టిఫికెట్ ఇవ్వాలని ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సర్వే కార్యక్రమము దూడపాక రాజేందర్, ఆలకుంట మల్లయ్య, ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్ హాజరై మాట్లాడుతూ 1993-94 సంవత్సర కాలంలో ఇల్లు లేని నిరుపేదలు 977 సర్వే నంబర్ గల 22 ఎకరాల 20 గుంటల భూమిలో సుమారుగా 1000 కుటుంబాలు అన్ని కులాలకి మతాలకి సంబంధించిన పేద ప్రజలు రేక్కాడితే, గాని డొక్కాడే వారందరూ వారి యొక్క చాలీచాలని ఆర్థిక ఇబ్బందులతో, జీవితాలను కొనసాగిస్తున్నారు వీరికి దారిద్ర రేఖకు దిగువగా ఉన్నా పేదలకి ప్రభుత్వం కల్పించిన తెల్ల రేషన్ కార్డ్ ఓటర్ గుర్తింపు పొదుపు మహిళా సంఘాలలో అన్ని రకాల అర్హతలు ఉండి ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి కార్పొరేషన్ అసెంబ్లీ ఎన్నికలలో తమ యొక్క ఓటుని రాజ్యాంగబద్ధంగా ఉపయోగించుకుంటున్నారు కానీ వారికి ఎంత మంది కమిషనర్లు, ఎమ్మార్వోలు, కలెక్టర్లు అధికారులు మారిన వీరికి ఇంటి నంబర్ యజమాని పేరు మరియు రెవెన్యూ పట్టా ఇప్పటివరకు ఇవ్వకపోవడం వలన అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారు.కావున వీరి యొక్క న్యాయమైన కోరికలని వెంటనే పరిష్కారం చేయాలని చెరువు శిఖం కన్వర్షన్ జీవో అసెంబ్లీలో తీర్మానం చేసి రెగ్యులరైజేషన్ పట్టాలు మంజూరు చేయాలని అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో అన్నింటిని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. పరిష్కారం అయ్యేంతవరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలని నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో నేతకాని భారతి, పొడి షెట్టి స్రవంతి, సుధా మల్ల సరిత కేశవరాజు ఉమా, ప్రమీల, స్వప్న, వసంత, మేకల అరవింద్, సుగుణ,శాఖ కార్యదర్శిలు పార్టీ సభ్యులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మేడపల్లి ఆరోగ్య కేంద్రాల తనిఖీ




**డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాలతో డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మేడపల్లిలోని ఆరోగ్య ఉప కేంద్రాలు మేడ పెల్లి, రాంపూర్, లక్ష్మి పురం తండాలలో నిర్వహిస్తున్న ఇమినైజేషన్ సెషన్స్, పర్యవేక్షించి అవగాహన కల్పించడం జరిగింది. ఇమినైజేషన్ వ్యాక్సిన్లు తీసుకోవడం వలన క్షయ, పోలియో, కామెర్లు, కంటసర్పి, కోరింత దగ్గు, ధనుర్వాతము, మెదడువాపు, న్యుమోనియా, మీజిల్స్, రూబెల్లా, జ్వరము, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, తీవ్ర నీళ్ల విరోచనాలు, కడుపునొప్పి, అందత్వ నివారణ మొదలగు వ్యాధులు రాకుండా ఉంటాయని వివరించడం జరిగింది. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 16 సంవత్సరాల వయసు వచ్చువరకు, వయసుకు తగ్గట్టుగా వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి బిడ్డలకు ఎలాంటి వ్యాధులకు గురి కాకుండా చేయాలని కోరినారు. ప్రజలు కూడా ఈ వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కలిగి తమ బిడ్డల ఆరోగ్యం కొరకు వైద్య ఆరోగ్యశాఖ అందించే వ్యాధి నిరోధక టీకాల పట్టిక రూపంలో ఉన్న ప్రతి వ్యాక్సిన్ ఇప్పించాలన్నారు. వర్షాకాలంలో అంటు వ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ ,చికెన్ గున్యా, మెదడువాపు, అలాగే తీవ్రమైన నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, టైఫాయిడ్ మొదలగు వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ అందించే ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను తెలుసుకొని ఇంటి పరిసరాలలో దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వేడి చేసి చల్లార్చిన నీటిని త్రాగాలని, వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యా బోధకురాలు వసంత ,ఆరోగ్య పర్యవేక్షకులు అజ్మీర రాజు, ఆరోగ్య కార్యకర్తలు సరిత, రేణుక, అంగన్వాడి కార్యకర్తలు పద్మ, సరోజ ఆశ కార్యకర్తలు రజిత, శారద, ప్రజలు మొదలగువారు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

కమలాపూర్ మండలంలోని గూడూరు, కమలాపూర్, మర్రిపల్లి గూడెం లోని రెండు పడక గదుల ఇళ్లు, దేశరాజుపల్లి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని గూడూరు గ్రామంలో 50 రెండు పడక గదుల ఇళ్లు, కమలాపూర్ లో 270 రెండు పడక గదుల ఇళ్లు, మరిపెల్లి గూడెంలో 50 రెండు పడక గదుల ఇళ్ళ సముదాయాలలో తాగునీరు, విద్యుత్తు, డ్రైనేజీ, తదితర మౌలిక వసతుల కల్పన, పైలట్ గ్రామమైన మండలంలోని దేశరాజు పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని గృహ నిర్మాణ, ఆర్ అండ్ బి శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించారు. రెండు పడక గదుల ఇళ్ల సముదాయంలో మౌలిక వసతుల కల్పన, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి గురించి ఆ శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మూడు గ్రామాలలోని రెండు పడక గదుల ఇళ్ల సముదాయంలో తాగునీరు విద్యుత్ డ్రైనేజ్ వ్యవస్థల పనులను త్వరగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బి శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దేశరాజుపల్లి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు పూర్తిస్థాయిలో నిర్మాణాలను పూర్తిచేసుకుని సెప్టెంబర్ 15 నాటికల్లా గృహప్రవేశాలకు సిద్ధం చేసి ఉంచాలని లబ్ధిదారులకు, అధికారులకు సూచించారు.



ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు 45 రోజుల్లో నిర్మాణ పనులు ప్రారంభించక పోతే వాటిని రద్దు చేస్తామన్నారు. ఇల్లు మొదలుపెట్టిన లబ్ధిదారులు 90 రోజుల్లో నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని అన్నారు. ఇండ్ల నిర్మాణాలను మరింత వేగవంతం చేసుకోవాలని లబ్ధిదారులకు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ డీఈ సిద్ధార్థ నాయక్, ఆర్ అండ్ బి డీఈ రాజు పాండే, కమలాపూర్ తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో గుండె బాబు, ఇతర అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# జాతీయ స్పేస్ డే కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**ఎం.పీ డా.కడియం కావ్య కి ఘన స్వాగతం పలికిన విద్యార్థులు**




**జై భీమ్ న్యూస్ వరంగల్**

జాతీయ స్పేస్ డే సందర్భంగా వరంగల్‌లోని జవహర్ నవోదయ పాఠశాలలో ఏర్పాటు చేసిన వేడుకలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు..ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ... అంతరిక్షం మానవ జాతి భవిష్యత్తుకు నూతన అవకాశాలను అందిస్తుందన్నారు. ఉపగ్రహాలు, రాకెట్లు, అంతరిక్ష పరిశోధనలతో విజ్ఞాన శాస్త్రం ప్రపంచాన్ని కొత్త దిశలో నడిపిస్తోందన్నారు. ఈ తరహా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో భారతదేశం ముందంజలో ఉందని తెలియజేశారు. భారత వ్యోమగామి శుభాన్షు శుక్లాభారత్ తరపున అంతరిక్షం చేరుకుని అరుదైన రికార్డ్ సాధించారని పేర్కొన్నారు. విద్యార్థుల వారి మనసులో ఉన్న కలల కోసం కష్టపడితేనే అవి నిజమవుతాయని అన్నారు. విద్యార్థులు ప్రశ్నించడం నేర్చుకోవాలి, ప్రశ్నలు అడగకుండా విజ్ఞానం పెరగదన్నారు. విద్యార్థులు కూడా శాస్త్ర సాంకేతికపై ఆసక్తి పెంచుకుని, కృషి, క్రమశిక్షణతో చదువుకుంటే భవిష్యత్తులో శాస్త్రవేత్తలు, పరిశోధకులు, అంతరిక్షయాత్రికులుగా నిలువగలరని పేర్కొన్నారు. అనంతరం ఎంపీ డాక్టర్ కడియం కావ్య విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించి వారిని అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో విజ్ఞానపరమైన ఆలోచనలను పెంచి, కొత్త ఆవిష్కరణలతో విద్యార్థులు ముందుకు వెళ్ళడానికి దోహదపడతాయని ఎంపీ అన్నారు. ఈ కార్యక్రమంలో నవోదయ ప్రిన్సిపాల్ పూర్ణిమా, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వినాయక చవితి వేడుకలు శాంతి సామరస్యాల నిర్వహించాలి




**జై భీమ్ న్యూస్ మహబూబ్ నగర్**

వినాయక చవితి సందర్భంగా మహబూబ్‌నగర్ సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం (ఐ.డి. ఓ.ఎస్) నందు పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, ఐఏఎస్ , జిల్లా ఎస్పీ.డి. జానకి, ఐపీఎస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వినాయక చవితి వేడుకలు శాంతి, సామరస్య వాతావరణంలో నిర్వహించబడాలని, అందరూ మత సమన్వయం పాటించాలని సూచించారు. మండపాల నిర్వాహకులు, కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ మాట్లాడుతూ, గణేష్ మండపాల ఏర్పాట్లు, శోభాయాత్రలు, బందోబస్తు విషయంలో పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటారని తెలిపారు. భద్రతా చర్యలకు సహకరించాలని, అనుమతులు తీసుకోవాలని, చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. ఈ క్రమంలో అధనపు జిల్లా కలెక్టర్ శివేంద్రప్రతాప్, ఐఏఎస్ ఇతర శాఖల జిల్లా అధికారులు, డి ఎస్ పి వెంకటేశ్వర్లు, డిసిఆర్బి డి.ఎస్. పి రమణా రెడ్డి, జిల్లా పోలీసు ఇన్స్పెక్టర్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు మరియు ఇతర అధికారులు, పీస్ కమిటీ సభ్యులు, మండప నిర్వాహకులు, మత పెద్దలు, ప్రజలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

ముంబై : మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని ఎలక్ట్రిక్ వాహనాలకు టోల్‌ప్లాజాలలో టోల్ మినహాయింపు కల్పిస్తున్నట్లు ప్రకటన చేసింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో కాలుష్యం తగ్గించడంతో పాటు ఎలక్ట్రిక్ వాహనాల కొనగోలును ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలుస్తోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేశంలో పెరుగుతన్న కాలుష్యం దృష్ట్యా మహారాష్ట్ర ప్రభుత్వం కాలుష్యం తగ్గించే దిశగా చర్యలు మొదలుపెట్టింది. ఈ మేరకు ఎలాక్ట్రిక్ వాహనాలకు టోల్ మినాహాయింపు ప్రకటించింది. ఎలాక్ట్రిక్ కార్లు, బైకులకు టోల్ ఫ్రీ చేస్తూ..నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో ప్రజలు ఎలాక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేయడానికి మొగ్గుచూపుతారని ప్రభుత్వం అభిప్రాయం వ్యక్తం చేస్తుంది. దీనితో పాటు- రాష్ట్రంలో పెద్ద ఎత్తున్న ఎలాక్ట్రిక్ వాహనాల కంపెనీలు ఏర్పాడుతాయని భావిస్తుంది. గతంలో ఢిల్లీలో వాహన కాలుష్యంతో ఏర్పడిన పరిణామాలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రంలోనూ వాహన కాలుష్యాన్ని తగ్గించే లక్ష్యంతో ఈవీల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం టోల్ ట్యాక్స్‌లను రద్దు చేస్తున్నట్లు- ప్రకటించింది.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి






### పండుగలను భక్తి భావంతో నిర్వహించుకోవాలి
### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

జై భీమ్ న్యూస్ వరంగల్

ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ సమావేశ మందిరంలో వరంగల్ పోలీస్ కమిషనట్ పరిధిలోని హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల కలెక్టర్లు, జి డబ్ల్యు ఎం సి కమిషనర్, సంబంధిత శాఖ అధికారులు గణేష్ ఉత్సవ కమిటీ, హిందూ ధర్మ పరిషత్, ముస్లిం మత పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు పోటీ తత్వంతో కాకుండా భక్తి భావంతో నిర్వహించాలని తెలిపారు. గణేష్ మండపాలకు విద్యుత్ శాఖ నుండి అనుమతులు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా గణేష్ మండళ్ల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖ పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. వాతావరణం కలుషితం కాకుండా ఉండేందుకు మట్టి వినాయకులు ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహించాలని, నవరాత్రి ఉత్సవాలను భక్తి భావంతో నిర్వహించుకునేలా ఏర్పాట్లను చేసుకోవాలని ఉత్సవ కమిటీ నిర్వాహకులను కోరారు. గత ఉత్సవాలు అనుభవాలు దృష్టిలో ఉంచుకొని ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఉత్సవాలను భక్తి భావంతో నిర్వహించుకునే విధంగా ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసువారితో సహకరించాలని కోరారు. గతంలో ఏర్పాటు చేసిన ఉత్సవ మండపాలకు ఎటువంటి అంతరాయం కలిగించకూడదని అదేవిధంగా ఏర్పాటు చేయడం మండపాలు భూతగాదాలు, వివాదమయ్యే ప్రదేశాలలో అనుమతులు ఇవ్వకూడదని పోలీసులకు సూచించారు. డీజే సౌండ్ సిస్టం అనుమతించకూడదని, మండళ్లు ఏర్పాటు చేసిన చోట్ల, సౌండ్ సిస్టం, నిమజ్జన సమయంలో భక్తి భావనతో కూడిన పాటలను మాత్రమే వేసే విధంగా చూడాలని కోరారు. గణేష్ నిమజ్జనం, మిలాద్ - ఉన్ -నబి ఒకెరోజు రావడం వలన ఎటువంటి మతసామరస్య దెబ్బతినకుండా ఉండేవిధంగా ముస్లిం సోదరులు సహకరించాలని కోరారు. ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా ఉత్సవాల నిర్వహించుకోవాలని కోరారు. నిమజ్జనోత్సవం అప్పుడు వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని, బారికేడ్ల ను ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జన ప్రదేశాల వద్ద చేపట్టాల్సిన చర్యలను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టరు స్నేహ శబరీష్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా పరిధిలో 12 నిమజ్జనం ప్రదేశాలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకుగాను అధికారులు తగు సూచనలు ఇవ్వడం జరిగిందని పారిశుధ్యం మండపాల వద్ద మరియు నిమజ్జన ప్రదేశాల్లో విద్యుత్తు ఏర్పాటు, క్రేన్లు ఎటువంటి దురదృష్టకర సంఘటన ల జరగకుండా ఉండేందుకుగాను ముందు జాగ్రత్త చర్యలు తీసుకునేందుకు ఆర్ అండ్ బి శాఖ ద్వారా భారీకేడ్ల ఏర్పాటు, మత్స్య శాఖ ద్వారా గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. నిమజ్జనోత్సవం సందర్భంగా చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. వివిధ శాఖల అధికారులను సమన్వయం చేస్తూ ప్రశాంత వాతావరణంలో పండుగను నిర్వహించుకునేలా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ జనగామ జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా చర్యలు చేపడతామన్నారు. జిల్లాలో 35 వరకు చెరువులు జిల్లావ్యాప్తంగా ఉన్నాయని అన్నారు. పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల సమన్వయంతో ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేలా కృషి చేస్తామన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని గణేష్ నిమజ్జన ప్రదేశంలో ముఖ్యంగా చిన్న వడ్డేపల్లి, పద్మాక్షి టెంపుల్ మున్నగు వరంగల్ జిల్లా పరిధిలో 15, హనుమకొండ జిల్లా పరిధిలో 12, నిమజ్జన ప్రదేశాలలో వివిధ పనులు నిర్వహణకు గాను 18 లక్షలు రూపాయలు కేటాయించడం జరిగిందని, మూడు విడతల శానిటేషన్ తాగునీటి సౌకర్యం చెరువులో గుర్రపు డెక్కలను తొలగించడం సిబ్బందికి భోజన సౌకర్యం ఏర్పాటు, హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం విగ్రహాల నిమజ్జనానికి ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు క్రేన్లను తగినంత ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ వరంగల్ జనగామ జిల్లాల ఆదనపు కలెక్టర్లు, డీసీపీలు, ఏసీపీలు, గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు, ముస్లిం పెద్దలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి

### సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలపై స్పందించవద్దు
### డీజేలకు అనుమతులు లేవు
### గణపతి మండప నిర్వాహక సభ్యులతో సమావేశం
### వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి
### పోలీస్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్




రాజన్న సిరిసిల్ల జిల్లా (వేములవాడ) జై భీమ్ న్యూస్

వేములవాడ రూరల్ మండల పరిధిలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని గణేష్ మండప నిర్వాహకుల తో సమావేశం నిర్వహించడం జరిగిందని వేములవాడ రూరల్ ఎస్ఐ అంజయ్య తెలిపారు. ఈ సందర్భంగా వేములవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.... ప్రతి పండుగ ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని సదుద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న వాటి వివరాల ఆధారంగా ఆన్లైన్ చేయడం విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేయడం చేస్తామని, నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా శోభయత్ర సాఫీగా సాగేలా పర్యవేక్షిస్తామన్నారు. గణపతి మండపాల వద్ద జరిగే కార్యక్రమాలకు బాధ్యత వహిస్తూ ప్రతి ఒక్క గణపతి మండప కమిటీ అధ్యక్షుడు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలి.గణేష్ మండపాల వద్ద నిర్మాణ కమిటీలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి నిరంతర నిఘా ఉంటుంది. 24ి7 నిరంతరం ప్రతి విగ్రహం వద్ద ఇద్దరు తప్పనిసరిగా ఉండాలి. పాయింట్ బుక్ ఏర్పాటు చేస్తాం, బ్లూ క్లోట్స్, పెట్రో కార్ వారు చెక్ చేయడం జరుగుతుంది అన్నారు. మండపాల పేరుతో ఎలాంటి లక్కీ డ్రాలు నిర్వహించకూడదు. అలాగే జూదాన్ని నిర్వహించరాదు. బలవంతపు చందాలు తీసుకోరాదు. గణేశుని మండపాల వద్దకు మద్యం సేవించి రాకుండా కమిటీ నిర్వాహకులు చూసుకోవాలి. ప్రతి మండపం వారు ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించకూడదు. తప్పనిసరిగా విద్యుత్ శాఖ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి, అనుమతి లేకుండా మండపాలకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయకూడదు. విద్యుత్ కనెక్షన్లు, లైట్ల ఏర్పాటుకు నాణ్యమైన వైర్లను, పరికరాలను వినియోగించాలి, ప్రమాదం జరగకుండా చూసుకోవాలి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల చుట్టూ ప్రక్కల నిమజ్జనం వెళ్లే దారులలో ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా ఉండేలాగా ముందుగానే చూసుకోవాలి. కొంతమంది సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు పుకార్లు ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా పోస్టులు పెట్టే అవకాశం ఉందని ప్రజలు వాటి పోస్టులను చూసి సంయమనం పాటించాలని, నిజామా ,అబద్ధమా అని స్థానిక పోలీస్ వారిని అడిగి తెలుకోవాలని అన్నారు. ఏలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే డయాల్ 100 లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసి మత ఘర్షణలు జరిగేలాగా లా అండ్ ఆర్డర్ సమస్య కు కారణం అయితే అట్టి వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు. గణేష్ నిమజ్జనంతో పాటు, మిలన్ -ఉన్ -నబి పండుగలు రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసులు సూచించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని శోభాయాత్ర సమయంలో పోలీస్ వారికీ శాంతి కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో వేములవాడ రూరల్ ఎస్ఐ అంజయ్య, గణేష్ మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

## నటి కరాటే కళ్యాణిపై పోలీసులకు ఫిర్యాదు

హైదరాబాద్,ఆగస్ట్23(జై భీమ్ న్యూస్) :

ప్రముఖ నటి కరాటే కళ్యాణిపై పోలీసులకు ఫిర్యాదు అందింది. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలను కించపరిచిన కారణంగా కరాటే కళ్యాణి పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కొంతమంది ఆ గ్రూప్ మహిళలు పోలీసులను ఆశ్రయించారు. బంజారాహిల్స్ ఏసీపీ వెంకట్ రెడ్డికి ఫిర్యాదు కాపీని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎన్‌బీటీ- నగర్ మార్కెట్‌లో గ్రూప్ మహిళలు అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నారంటూ కరాటే కళ్యాణి సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని వారు మండిపడ్డారు. తమ ప్రాంతానికి ఎలాంటి సంబంధం లేని ఓ మహిళ కనీసం అక్కడి పరిస్థితులపై ఎలాంటి అవగాహన లేకుండా తమపై దుష్ప్రచారం చేయడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. లాభాపేక్ష లేకుండా తమ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని తప్పు పట్టడం ఏంటని ప్రశ్నించారు. లేడీ బౌన్సర్లు అంటూ ఆమె మాట్లాడిన తీరు తమను తీవ్రంగా కలిచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలను కించపరిచిన కరాటే కళ్యాణిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు- చెప్పారు.


## విశ్వకర్మ జాతీయ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం



జై భీమ్ న్యూస్ హన్మకొండ

శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళా పరిషత్ జాతీయ సాహితీ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ, తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంయుక్త ఆధ్వర్యంలో సెప్టెంబర్ లో నిర్వహించే శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాలలో కృషిచేసిన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కార్యక్రమ నిర్వహణ కమిటీ సలహాదారులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,చైర్మన్ పోలోజు రాజ్ కుమార్,గౌరవ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి,సలహాదారులు డాక్టర్ వలబోజు మోహన్ రావు,తుమ్మనపల్లి పూర్ణచందర్,కో చైర్మన్ అద్దంకి నాగరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం సెప్టెంబర్ 21న హుస్నాబాద్ పట్టణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 9640771008 నెంబర్ లో సంప్రదించలన్నారు.

## శాతవాహన విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజీలో తక్షణ ప్రవేశాలు




హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

శాతవాహన విశ్వవిద్యాలయం గాంధీనగర్ (హుస్నాబాద్)లో గల ఇంజనీరింగ్ కళాశాలలోని బి.టెక్ మొదటి సంవత్సరం లో మిగిలిన సీట్ల భర్తీకి ఈ నెల 26వ తేదీన తక్షణ ప్రవేశాలు సి.ఎస్.సి, ఈసిఈ, సి.ఎస్.సి ఎఐ (స్పాట్ అడ్మిషన్లు) నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె. తిరుపతి రెడ్డి తెలిపారు. అభ్యర్థులు ఉదయం 11 గంటలకు గాంధీనగర్ సమీపం లోని ఇంజనీరింగ్ కళాశాల మొదటి అంతస్థులో హాజరు కావాలన్నారు. ఇప్పటి వరకు ఎక్కడా అడ్మిషన్ తీసుకోని వారికి అవకాశం ఉంటుందని, అభ్యర్థులు ఇంటర్మీడియట్ వరకు టీసీతో సహా అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావలన్నారు. వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ zzz1vdwdydkdqd1df11qను సందర్శించాలని సూచించారు.

## రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

జై భీమ్ న్యూస్ హన్మకొండ

సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్యా బోధనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పిల్లల నుంచి వస్తున్న వినతులు ఆధారంగానే విద్యా బోధన, భోజన సౌకర్యాలు హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లతో మంత్రి లక్ష్మణ్ కుమార్ సమీక్షా సమావేశం మంత్రి తో పాటు సమీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు హనుమకొండ: రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ, సాధికారత శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. హనుమకొండ జిల్లా పర్యటన నిమిత్తం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమం, మైనారిటీల సంక్షేమం, వికలాంగులు, సీనియర్ సిటిజన్లు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హనుమకొండ, వరంగల్ జిల్లాలలో ఉన్న సంక్షేమ, ఆశ్రమ గురుకుల పాఠశాలల వివరాలు అడిగి తెలుసుకున్నారు. హనుమకొండ వరంగల్ జిల్లాలో ఉన్న సాంఘిక, గిరిజన, మైనారిటీ సంక్షేమ శాఖల గురుకుల పాఠశాలలు కళాశాలలు గురించిన వివరాలను జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద మంత్రికి వివరించారు. అనంతరం రాష్ట్ర మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న భోజన, వసతిలో జరుగుతున్న లోపాలను జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షణ చేసి సరి చేయాలని కలెక్టర్లకు తెలిపారు. ప్రతి గురుకుల ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫిర్యాదులు పెట్టె క్రమం తప్పకుండా పరిశీలించాలని, ఫిర్యాదుల బాక్సులో వస్తున్న ఫిర్యాదులు వాటికి గల కారణాలను వెంటనే తెలుసుకొని పరిష్కార మార్గాలను చూడాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురుకుల, ఆశ్రమ పాఠశాలల అభివృద్ధితో పాటు విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టి అధిక నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి మెరుగైన ఫలితాలు అందించాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో వరంగల్ పశ్చిమ వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్ వివిధ గురుకులాల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# లంచం తీసుకుంటూ పట్టుపడ్డ డోర్నకల్ సిఐ



**డోర్నకల్, జై భీమ్ క్రైమ్ న్యూస్**

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలో ఏసీబీ అధికారులు దాడులు చేశారు ఓ వ్యాపారి నుంచి డోర్నకల్ సీఐ రాజేష్ ముప్పై వేలు లంచం తీసుకుంటుండగా శనివారం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా బేతోలు ప్రాంతానికి చెందిన ఓ వ్యాపారి వద్ద ఓ కేసు విషయంలో రాజేష్ నాయక్ యాభై వేలు డిమాండ్ చేయగా సదరు వ్యాపారి ముప్పై వేల రూపాయలు ఇచ్చేందుకు అంగీకరించగా అనంతరం సదరు వ్యాపారి ఏసీబీని ఆశ్రయించగా ఏసీబీ అధికారులు శనివారం సీఐ రాజేష్ ఇంట్లో వ్యాపారి నగదు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకోని సీఐ రాజేష్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు కొనసాగిస్తున్నారు.

# బీజేపీ దేశాన్ని దోచుకుంటోంది

**దేశాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం**

**వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య**

**పీసీసీ జనహిత పాదయాత్ర సమీక్ష సమావేశంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**




**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

దేశానికి రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అయితే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ డీసీసీ భవన్‌లో జరిగిన తెలంగాణ పీసీసీ జనహిత పాదయాత్ర సమీక్షా సమావేశంలో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ధనసరి సీతక్క, ఉమ్మడి వరంగల్ జిల్లా శాసనసభ్యులతో కలిసి వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ... బీజేపీ దేశాన్ని దోచుకుంటుందని అన్నారు. ఓటు హక్కును లాక్కొని దొంగ దారిన మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తోంది అని ఎంపీ విమర్శించారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ 25.08.2025 రోజున సాయంత్రం 04.00 గంటలకు, వర్ధన్నపేట మండలం, ఇల్లంద మార్కెట్ నుండి వర్ధన్నపేట టౌన్ అంబేద్కర్ సెంటర్ వరకు పాదయాత్ర చేయనున్నారని తెలియజేశారు. ఈ పాదయాత్రకు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాప్రతినిధులు, నాయకుడు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరంగల్ నగర అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఇప్పటికే 6 వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించడంతో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. వరంగల్‌ను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. రానున్న 2029 ఎన్నికల్లో రాహుల్ గాంధీ ని ప్రధానిని చేయడం కోసం ప్రతి ఒక్క కార్యకర్త ఒక్కో సైనికుల్లా కృషి చేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు.

# శ్రావణ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన ఆకుల ఇంద్రసేనారెడ్డి

**చౌటుప్పల్ : జై భీమ్ న్యూస్**

చౌటుప్పల్ మండలం ధర్మాజీ గూడెం గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్య దర్శి బత్తుల శ్రీహరి పెద్ద కుమారుడు స్వర్గీయ బత్తుల శ్రవణ్ కుమార్ అకాల మరణం పొందినందున శనివారం రోజు వారి నివాసంలో శ్రావణ్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ మాజీ కౌన్సిలర్ శ్రీ కొయ్యడ సైదులు గౌడ్ మాజీ సర్పంచ్ శ్రీ పాశం సంజయ్ బాబు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, నాయకులు ఉదరి శంకర్ , జువ్వి నరసింహ, ఊదరీ శ్రీనివాస్, ఐతరాజు లింగస్వామి, గోపన బోయిన మహేష్ యాదవ్, పాశం రాజేష్ ముదిరాజ్, ఎంగలి భీమిరెడ్డి, నరసింహ చారి, ఉదరీ గణేష్ తదితరులు పాల్గొన్నారు.




# జనహిత పాదయాత్ర ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించిన ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షురాలు, పిసిసి ఇంచార్జిలు





**జై భీమ్ న్యూస్ వరంగల్**

వర్ధన్నపేట మండలం నియోజకవర్గంలో ఈ నెల ఆగష్టు 25వ తేదీనా ఎ.ఐ.సి.సి. తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్,పీ.సీ.సీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జనహిత పాదయాత్ర వర్ధన్నపేట మండల ఇల్లంద వ్యవసాయ మార్కెట్ నుండి వర్ధన్నపేట టౌన్ అంబేద్కర్ సెంటర్ వరకు అనంతరం కార్నర్ నిర్వహించబడుతున్న సందర్భంగా జనహిత పాదయాత్ర విజయవంతం చేయటం పై నేడు క్షేత్ర స్థాయి లో జనహిత పాదయాత్ర ఇంచార్జిలు ఎమ్మెల్సీ శంకర్ నాయక్, పులి అనిల్, జూలూరి ధనలక్ష్మి, టీ.పీ.సీ.సీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, నమిండ్ల శ్రీనివాస్, బొంతు రామ్మోహన్, పీసీసీ ప్రధాన కార్యదర్శులు దుద్దిళ్ల శ్రీను బాబు, పల్లె శ్రీనివాస్ గౌడ్, మోత్కూరి ధర్మారావు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు.ఎర్రబెల్లి స్వర్ణ తో కలిసి ముందస్తు ఏర్పాట్లను కార్యకర్తలతో కలసి పరిశీలించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం ఎ.ఐ.సి.సి తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టి.పి.సి.సి అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పర్యటన లో భాగంగా చేపట్టనున్న జనహిత పాదయాత్ర లో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున తరలివస్తున్న కార్యకర్తలకు అవసరమైన ఏర్పాట్లను నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు జనహిత పాదయాత్రకు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తుల్లా రవి, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల, టౌన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో మరింత ఊపందుకున్న బిఆర్ఎస్





**వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.ఆర్, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ చేరికలు**

**కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ - జమ్మికుంట మాజీ సర్పంచులు బిఆర్ఎస్ లో చేరిక**

**జై భీమ్ న్యూస్ కరీంనగర్**

హుజురాబాద్ నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం రోజురోజుకు వేడెక్కుతోంది. నిన్న మొన్న బిజెపి నుంచి ఈటెల ముఖ్య అనుచరులు పార్టీని వీడి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఇదిలా ఉండగా ఒక్కరోజు వ్యవధిలోనే అటు కాంగ్రెస్ పార్టీ నుంచి కూడా పలువురు మాజీ సర్పంచులు, కీలక నేతలు బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. హుజురాబాద్లో బిఆర్ఎస్ పార్టీ హవా కొనసాగుతుంది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకపోవడంతో పాటు జమ్మికుంట మండలానికి చెందిన పలువురు మాజీ సర్పంచులు, కీలక నేతలు ఈరోజు కాంగ్రెస్‌కు రాజీనామా చేసి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరినవారిలో 1,తనుగులా మాజీ సర్పంచ్ రామస్వామి 2,శంభునిపల్లి మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి 3,పాపక్కపల్లి మాజీ సర్పంచ్ మహేందర్ 4,శాయంపేట మాజీ సర్పంచ్ భద్రయ్య 5,నాగంపేట మాజీ సర్పంచ్ కృష్ణ రెడ్డి 6, రాచపల్లి సదానందం 7,జైద శ్రీనివాస్ హుజురాబాద్ ప్రజానేత, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో గులాబీ కండువాలు కప్పుకున్న నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బిఆర్ఎస్ హయాంలోని జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే తిరిగి కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని అన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్తిస్థాయిలో వ్యతిరేకత వచ్చిందని, పార్టీలో కొనసాగితే తమకు రాజకీయ భవిష్యత్తుతో పాటు కనీస విలువ కూడా ఉండదని గ్రహించి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం పోరాడే బిఆర్ఎస్ పార్టీలో చేరమన్నారు. స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కూడా నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరేలా అనుక్షణం ప్రభుత్వంతో పోరాడుతున్నారని, ఇకనుంచి మేము కూడా అతని బాటలోనే నడుస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత పాలనతో విసిగిపోయారని, ముఖ్యంగా రైతులతోపాటు అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కెసిఆర్ పాలనలో తెలంగాణలో రామరాజ్యం నడిచిందని, ఇప్పుడు రాక్షస పాలన నడుస్తుందని అన్నారు. పది సంవత్సరాల కెసిఆర్ పాలనలో తెలంగాణ సస్యశ్యామలమైందని, దేశంలోనే అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలంతా తిరిగి కెసిఆర్ పాలన కోరుకుంటున్నారని, భవిష్యత్తులో తప్పక కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలంతా బిఆర్ఎస్ పార్టీ వైపే చూస్తున్నారని, ఇకనుంచి రాబోయే అన్ని ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జైయకేతనం ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కెళ్లపల్లి రాజేశ్వర్ రావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## సిట్ వెల్లడించినట్లు వస్తున్న వార్తలు అవాస్తవం

**సిట్ ప్రశ్నలకు నేరుగా సమాధానం చెప్పా**

**అరెస్ట్ చేశారంటూ అసత్య ప్రచారం చేశారు**

**మాజీమంత్రి నారాయణ స్వామి సంచలన వ్యాఖ్యలు**

**చిత్తూరు,ఆగస్ట్23(జై భీమ్ న్యూస్) :**

ఏపీలో సంచలనంగా మారిన లిక్కర్ స్కాం కేసులో శుక్రవారం రోజు వైసీపీ సీనియర్ నేత, మాజీ డిప్యూటీ- సీఎం నారాయణస్వామిని సిట్ అధికారులు ప్రశ్నించారు.. దాదాపు 6 గంటల పాటు నారాయణస్వామిని విచారించిన సిట్ అధికారులు కీలక విషయాలు రాబట్టారని.. ఆయన కీలక సమాచారం ఇచ్చారని, ల్యాప్‌టాప్ కూడా సీజ్ చేశారని వార్తలు వచ్చాయి.. అయితే, సిట్ విచారణపై మరోసారి మీడియాతో మాట్లాడిన మాజీ డిప్యూటీ- సీఎం నారాయణస్వామి.. ఆసక్తికర విషయాలు వెల్లడించారు.. సిట్ వారు సహకరించారు.. వారు అడిగిన ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాను... కేసుతో నాకేం సంబంధం లేదు.. అంతా పైవాళ్లే చేశారని నేను ఎక్కడ సిట్ అధికారులకు చెప్పలేదని స్పష్టం చేశారు.. సిట్ అధికారులు ఇబ్బంది పడే ప్రశ్నలు అడిగినా.. నేను సమాధానం చెప్పాను... నన్ను అరెస్టు చేశారంటూ కొందరూ అసత్య ప్రచారం చేశారని మండిపడ్డారు. నేనెప్పుడూ నీతిగా, నిజాయితీ బతికాను... ఎప్పుడూ తప్పు చేయలేదు.. అవినీతి చేయలేదన్నారు నారాయణస్వామి.. ఇక, నాకు ల్యాప్‌టాప్ అంటే ఏంటో.. దానిని ఎలా వాడాలో కూడా తెలియదు.. నాకు వాట్సాప్ వాడటం కూడా రాదన్నారు.. ల్యాప్ టాప్ సిట్ అధికారులు తీసుకుని పోలేదన్నారు.. ప్రభుత్వం తరపున మద్యం అమ్మకాలు చేస్తే అవినీతికి అవకాశం ఉండదు అని తెలిపారు.. ప్రైవేటు- గా అమ్మకాలు సాగిస్తేనే అవినీతి జరుగుతుందన్నారు.. కూటమీ ప్రభుత్వంలో రాష్ట్రంలో పాల ప్యాకెట్ల కంటే మద్యం 24 గంటలకు దొరుకుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.. నేను ఎక్కడ తప్పుడు సంతకాలు పెట్టలేదు... నేను ఏంటో చంద్రబాబుకు తెలుసు.... నేను మంచోడినని ఆయనే చెప్పారని గుర్తుచేసుకున్నారు.. మరోవైపు, జగన్ ఎప్పుడూ పిలిచి చెప్పిన పనులు చేయాలని నాకు చెప్పలేదు... ఎప్పుడూ పిలిస్తే అప్పుడు విచారణకు వెళ్తాను అన్నారు.. ఎనిమిది కోట్లు- దొరికిందని అసత్య ప్రచారం చేశారని మాజీ డిప్యూటీ- సీఎం నారాయణస్వామి మండిపడ్డారు..

## ఆదాయం తగ్గి..అప్పులు పెరిగాయి

**ఎక్స్ వేదికగా ఆర్థిక పరిస్థితిపై జగన్ విమర్శలు**

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిపై సోషల్ మీడియా వేదికగా మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఎక్స్ లో స్పందించిన ఆయన.. ఆదాయాలు తగ్గిపోయి, అప్పులు పెరగటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. కాగ్ నివేదికలపై ఎక్స్ లో ట్వీట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు భారీగా తగ్గి, అప్పులు పెరిగి పోతున్నాయి.. కూటమి ప్రభుత్వ విధానాలతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.. ఆదాయాలు తగ్గి, అప్పులు పెరిగిపోతున్న ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం పునరాలోచన చేయాలని హితవు చెప్పారు.. అన్ని స్థాయిల్లో పెరిగిన అవినీతిని అరికట్టాలని సూచించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాగ్ నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. 2019-24 మధ్య మా ప్రభుత్వంపై టీ-డీపీ, జనసేన పార్టీలు పదేపదే అబద్దాలు చెప్పాయి. రాష్ట్రంలో ఆదాయ వృద్ధి తగ్గిందనీ, అభివృద్ధి అనేదే లేదని తప్పుడు ప్రచారం చేశాయి. తాము అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తామంటూ కూటమి నేతలు నమ్మబలికారు. కానీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ఆదాయాలు భారీగా తగ్గాయని పేర్కొన్నారు జగన్.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ సొంత ఆదాయాలు కేవలం 3.08 శాతం మాత్రమే పెరిగాయని తెలిపారు జగన్.. కేంద్ర ప్రభుత్వ ఆదాయాల వృద్ధి 12.04 శాతం పెరగగా, ఏపీ ఆదాయం భారీగా తగ్గిపోయిందన్న ఆయన. కూటమి ప్రభుత్వం చెప్పినట్టు- నిజంగానే ఏపీ ఆర్థిక వృద్ధి 12.02 శాతం ఉంటే, మరి ఆదాయం పెరుగుదల 3.08 శాతం దగ్గరే ఎందుకు ఆగిపోయింది? అని ప్రశ్నించారు.. గతేడాదితో పోల్చితే ఈఏడాది కొంత ఆశాజనకంగా ఉంటుందనుకుంటే మొదటి నాలుగు నెలల్లో కూడా అదే పరిస్థితి నెలకొంన్న ఆయన.. ప్రజల్లో కొనుగోలు శక్తి కూడా బాగా తగ్గిపోయిందన్నారు.. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఆదాయాల వృద్ధి పది శాతం ఉండాల్సి ఉండగా, కేవలం 2.39 శాతం మాత్రమే ఉంది. మా హయాంలో అన్ని రకాల అప్పులు కలిపి రూ.3,32,671 కోట్లు- మాత్రమే.. కానీ, టీ-డీపీ కూటమి ప్రభుత్వం ఈ 14 నెలల్లోనే ఏకంగా రూ. 1,86,361 కోట్లు- అప్పు చేసింది.. అంటే మా ఐదేళ్ల హయాంలో చేసిన అప్పుల్లో ఇప్పటికే 56 శాతం చేశారని పేర్కొన్నారు..

# పార్లమెంటు సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల విషయంలో ఎలాంటి చర్చ జరగకపోవడం సిగ్గుచేటని ఆవేదన వ్యక్తం చేశారు

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

ఆరేగంటి నాగరాజు గౌడ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి నాగరాజు మాట్లాడుతూ 19 బిల్లులకు ఆమోదం తెలిపిన పార్లమెంటు బిసి బిల్లు విషయంలో మొండి చేయి చూపించడం బాధాకరమని అని వర్షాకాల పార్లమెంటు సమావేశాలు తూతూ మంత్రంగా ముగిశాయని దేశ జనాభాలో మెజార్టీ జనాభా ఉన్న బీసీ కులాలు పై ఎటువంటి చర్చ నిర్ణయాలు తీసుకోలేదని నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై అడగాల్సిన ఇండియా కూటమి అడగకుండా బీసీలకు అన్యాయం చేస్తే బాధ్యతతో స్పందించాల్సిన ఎన్డీఏ కూటమి స్పందించకుండా బీసీలకు అన్యాయం చేశారని మండిపడ్డారు. వర్షాకాల పార్లమెంటు సమావేశాలు బీసీలకు తీవ్ర నిరాశ నిస్రోహలకు గురిచేశాయని నాగరాజు అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో విద్యా ఉద్యోగ రాజకీయ రంగంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో చేసిన బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపించిన తర్వాత రెండు సార్లు ఢిల్లీ లో పెద్ద ఎత్తున బీసీల ధర్నా జరిపినప్పటికీ కనీసం పార్లమెంట్లో చర్చించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్డీఏ కూటమిపై ఒత్తిడి తేవలసిన ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పార్లమెంట్లో మాట్లాడకపోవడం బీసీల పై సవతి తల్లి ప్రేమను ప్రదర్శించడం సిగ్గుచేటుగా ఉందన్నారు కేవలం రాహుల్ గాంధీ బహిరంగ సభలలో మాత్రమే బీసీల ప్రస్తావన తీసుకొస్తాఉన్నారని పార్లమెంట్లో ఏ ఒక్కరోజు కూడా బీసీ రిజర్వేషన్ల గురించి మాట్లాడలేదని దుయ్యబట్టారు బీసీల పైన చిత్తశుద్ధి ఉంటే బీసీల పైన ప్రేమ ఉంటే పార్లమెంటు సమావేశాల్లో రాహుల్ గాంధీ ఎందుకు బీసీ రిజర్వేషన్ల గురించి మాట్లాడలేదో చెప్పాల్సిన అవసరం ఉందన్నారు కామారెడ్డి డిక్లరేషన్ లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగంలో 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పినటువంటి రాహుల్ గాంధీ పార్లమెంట్ సమావేశాల్లో ఏ ఒక్క రోజు కూడా మాట్లాడకపోవడం బీసీలను మోసం చేసినట్టే అని మండిపడ్డారు ఢిల్లీలో రెండుసార్లు పెద్ద ఎత్తున జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని చేసినప్పటికీ కూడా రాహుల్ గాంధీ రాకపోవడానికి కారణం ఏందో కూడా తెలంగాణ సమాజానికి యావత్ బీసీ సమాజానికి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు ఇది ఇలా ఉంటే బీసీ అని చెప్పుకుంటున్నటువంటి ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంట్ సమావేశాల్లో ఏ ఒక్క రోజు కూడా బీసీ రిజర్వేషన్ల గురించి మాట్లాడకపోవడం బాధాకరమన్నారు ఒక బీసీ బిడ్డ అయి మూడుసార్లు ప్రధానమంత్రి అయినప్పటికీ కూడా బీసీల పైన ప్రేమను కరపరచకపోవడం అనేది సిగ్గుచేటు అన్నారు ఇండియా కూటమి ఎన్డీఏ కూటములకు చిత్తశుద్ధి లేదన్నారు ఇకపైన కాంగ్రెస్ బిజెపి పార్టీలను నమ్మేది లేదన్నారు ఇక తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థలు జరగబోయేటటువంటి ఎన్నికల్లో బీసీల దమ్మేందో ధైర్యమేందో సత్తా ఏందో నిరూపిస్తామని హెచ్చరించారు.



# కోర్టు తీర్పు హర్షణీయం

**క్రైస్తవ మిషనరీ ఆస్తులను కాపాడుకోవడమే మా లక్ష్యం**

**కోర్టు తీర్పు కట్టుబడి ఉంటాం**

**30 సంవత్సరాల దీర్ఘ పోరాటంతో జారీ చేయబడ్డ అంతిమ తీర్పు**

**మద్రాస్ కోటు ఉత్తర్వులపై హర్షం వ్యక్తం చేసిన సీబీసీ సంఘం ప్రతినిధులు**

**ఓఎస్ నెంబర్: 124/194 తీర్పు క్రైస్తవ ఆస్తులను కాపాడంది**

**సమిష్టి కృషితో పోరాడిన క్రైస్తవ సంఘం ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు**




**హనుమకొండ జై భీమ్ న్యూస్.:-**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బాప్టిస్ట్ క్రైస్తవ ఆస్తులను కాపాడు కోవడం కోసం ఓఎస్ నెంబర్ 124/1994 మద్రాస్ కోర్టు తుది తీర్పును జారీ చేయడం , రాష్ట్రవ్యాప్తంగా బాప్టిస్ట్ క్రైస్తవ సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.కోర్టు తీర్పులో ఇరుపక్షాల వాదనలను బలంగా పొందపరచి తుది తీర్పు క్రైస్తవ మిషనరీ ఆస్తులను అమ్మడానికి గాని కొనడానికి గాని వీలు లేదని తేల్చేసింది. దైవ పరిచర్యతో పాటు మిషనరీ పరిచర్య కొనసాగించుటకు మాత్రమే మిషనరీ భూములను ఉపయోగించుకోవాలని కోర్టు తుది తీర్పులో సుస్పష్టంగా తెలియజేయడం జరిగింది. 30 ఏళ్ళపాటు సుదీర్ఘంగా కొనసాగించబడిన పోరాటాల ఫలితం అదే తరహాలో 30 ఏళ్ల క్రైస్తవ సంఘ కాపరులు, క్రైస్తవ సంఘ ప్రతినిధుల ప్రార్థన ఫలితం తుది తీర్పుకు నిదర్శనంగా మారింది. భూమిని ఆక్రమించుకోవాలని ప్రయత్నం చేస్తున్న వ్యక్తులతో పాటు మిషనరీ ఆస్తులను అమ్మివేసిన సొసైటీ ప్రతినిధులకు పూర్తి విరోధంగా తీర్పు రావడం క్రైస్తవ సంఘాల విజయంగా భావించాల్సి ఉంది. కోర్టు తీర్పుల్లో తెలంగాణ వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా తమిళనాడు వ్యాప్తంగా ఉండబడిన క్రైస్తవ మిషనరీ బాప్టిస్ట్ చర్చ్, మిషనరీ బాప్టిస్ట్ చర్చ్ ఆస్తులు వివరాలు షెడ్యూల్స్ తో పాటు ప్రాంతాలవారీగా సర్వే నెంబర్ల వారిగా విస్తీర్ణాలతో కూడిన ఆధారాలను పొందపరుస్తూ తీర్పురావడం మిషనరీ ఆస్తులను కాపాడుకోవడానికి బలమైన ఆధారం లభించినట్లైంది. 1979 మొదలుకొని నేటి వరకు మిషనరీ బాప్టిస్ట్ చర్చ్ ఆస్తులలో చేయబడిన భూ క్రయవిక్రయాలు ఏమాత్రం చెల్లుబాటు కానేరవని రిజిస్ట్రేషన్లు చేయబడిన అన్ని దస్తావేజులను రద్దు పరుస్తూ భూములను మిషనరీ ఆస్తుల లోనికి తిరిగి కలిపి వేయాలని తీర్పును వెల్లడించడనైనది. బాప్టిస్ట్ క్రైస్తవ సంఘాల ప్రతినిధుల ఎడతెగకుండాచేసిన పోరాటం ఫలించడం కోసం తీవ్రంగా శ్రమిస్తూ సొంత నిధులతో ఆధారాలను సమకూర్చుకోవడమే కాకుండా కోర్టు తీర్పు వచ్చేవరకు కష్టపడి పోరాటాలు చేసిన బాప్టిస్ట్ క్రైస్తవ ప్రతినిధుల పోటు తీర్పును ఎంతో గౌరవిస్తూ మానసిక ఆర్థిక స్థితిలో నుండి ఉపశమన పొందారు. తెలంగాణ రాష్ట్రంలోని హన్మకొండ జిల్లాలో గల సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ క్రైస్తవ మిషనరీ ఆస్తులను కాపాడుకోవడం కోసం చేసిన విష్ణ ప్రయత్నాలు సఫలీకృతం కావడంతో సంఘ పెద్దల ఆధ్వర్యంలో మిషన్ హాస్పిటల్ ప్రాంగణంలో గురువారం పత్రిక సమావేశం నిర్వహించి కోర్టు తీర్పు వివరాలను పత్రిక ముఖంగా క్రైస్తవ ప్రతినిధులు చర్చి పెద్దలు వెల్లడించారు. హన్మకొండ బాప్టిస్ట్ చర్చ్ మిషనరీ ఆస్తులపై వెలువడిన తీర్పులో తుది తీర్పు పూర్తిగా మిషనరీ ఆస్తులకు అనుకూలంగా రావడంతో ప్రత్యర్థుల కదలికలతో పాటు ఉండబడిన భూమి కబ్జాలు కాకుండా భద్రతా వలయంలో ప్రహరీ గోడలు నిర్మించడమే కాకుండా ఇకనుండి స్థిరాస్తులపై పూర్తి హక్కులు మిషనరీ సంస్థకే చెందునని బహాటంగా విశ్వసిస్తూ ఆస్తుల రక్షణలో భాగంగా ప్రహరీ గోడా నిర్మించుకోవడంతో పాటు ఆస్తుల రక్షణకు సహకరిస్తున్న స్థానిక రాజకీయ నాయకులకు ప్రజాప్రతినిధులకు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో నూతన సొసైటీ ఎన్నికకు త్వరలో కార్యాచరణ చేపడుతున్నట్లు కోర్టు ఉత్తర్వులు, సూచనలు తూచా తప్పకుండా పాటిస్తామని తెలియజేస్తూ చర్చి ప్రాంగణంలో ఆస్తులను కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరు సహకరిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని తెలియజేశారు. కార్యక్రమంలో సిపిసి సంఘ పెద్దలతో పాటు మూడు రాష్ట్రాలకు చెందిన క్రైస్తవ బాప్టిస్ట్ సంఘాల ప్రతినిధులు సీనియర్ న్యాయవాది సంఘం కాపరులు పలువురు పెద్దలు స్త్రీల సమాజం పలువురు ప్రముఖులు పెద్దలు క్రైస్తవులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరా పెంచేందుకు అన్ని చర్యలు

**మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**

**హైదరాబాద్,ఆగస్ట్23(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రానికి యూరియా సరఫరాను పెంచేందుకు మా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని, ప్రతిపక్షాల దుష్ప్రచారంతో రైతులు ఆందోళనకు గురి కావొద్దని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్సి ఎల్) యాజమాన్యం, వ్యవసాయ శాఖ, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులతో శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎఫ్సిఎల్ లో ఉత్పత్తి నిలిచిపోవడానికి గల కారణాలపై ఆరా తీశారు. ఈ సీజన్ లో 145 రోజుల్లో 40 రోజులు మాత్రమే ప్లాంట్ పనిచేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తరచూ ఇలాంటి పరిస్థితులు తలెత్తుతుంటే శాశ్వత చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆర్ఎఫ్సీఎల్ సీఈవో అలోక్ సింఘాల్ ను ప్రశ్నించారు. మిమ్మల్ని మేం కేవలం వ్యాపారవేత్తలుగా మాత్రమే చూడటం లేదని, రాష్ట్రాభివృద్ధిలో మాతో కలిసి నడిచే భాగస్వామిగా చూస్తున్నామని స్పష్టం చేశారు. ప్లాంట్ పునరుద్ధరణకు రూపొందించిన యాక్షన్ ప్లాన్ ను సమీక్షించి మార్గనిర్దేశర చేశారు. ఇతర రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణను చూడవద్దన్నారు. రామగుండంలో ఉత్పత్తి ప్రారంభమయ్యే వరకు ఆర్ఎఫ్సీఎల్ మాతృ సంస్థ ఎన్ఎఫ్ఎల్ కు సంబంధించిన ఇతర ఎ÷-లాంట్ల నుంచి తెలంగాణకు ప్రతి రోజు ఒక రేకు యూరియాను సరఫరా చేసేలా చొరవ చూపాలని కోరారు. ఈ విషయంలో మీకేమైనా ఇబ్బందులుంటే కేంద్రంతో మాట్లాడి పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని భరోసానిచ్చారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఆర్ఎఫ్సీఎల్ రామగుండం యూనిట్ హెడ్, జీఎం రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరు ఎస్బిఐ వ్యవహారంలో విస్తుపోయే నిజాలు

**రూ.12.61 కోట్ల బంగారం, రూ.1.10 కోట్ల నగదు అపహరణ**

**పోలీసులకు ఫిర్యాదు చేసిన బ్యాంక్ అధికారులు**

**చెన్నూరు,ఆగస్ట్23(జై భీమ్ న్యూస్):**

మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని ఎస్బీఐ-2 బ్రాంచిలో బంగారం, నగదు భారీగా అపహరణకు గురైనట్లు- అధికారులు గుర్తించారు. బ్యాంకు అధికారుల ఆడిట్ నేపథ్యంలో ఈనెల 21న ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. గత 3 రోజులుగా బ్యాంకు, పోలీసు అధికారులు విచారణ జరిపారు. రూ. 12.61 కోట్ల విలువైన బంగారం, రూ. 1.10 కోట్ల నగదు అపహరణకు గురైనట్లు- తేలడంతో శనివారం బ్యాంకు అధికారులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. బ్యాంకులో క్యాషియర్‌గా విధులు నిర్వహిస్తున్న మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం శెట్‌పల్లి గ్రామానికి చెందిన నరిగె రవీందర్ ప్రధాన సూత్రధారిగా అనుమానిస్తున్నారు. అతడితో పాటు- మరో తొమ్మిది మంది అనుమానితులను గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. చెన్నూరు పట్టణ సీఐ దేవేందర్ కేసుకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. నరిగె రవీందర్, కొంగండి బీరేశ్, నరిగె సరిత, నరిగె స్వర్ణలత అలియాస్ గోపు, ఉమ్మల సురేష్, కొదటి రాజశేఖర్, గౌడ సుమన్, ఎసంపల్లి సాయికిరణ్, ఎల్.సందీప్, మోత్కూరి రమ్యలపై కేసు నమోదు చేసినట్లు- సీఐ తెలిపారు. నిందితులను త్వరలోనే పట్టు-కుని బాధితులకు న్యాయం చేస్తామని పేర్కొన్నారు. ఎస్బీఐ ప్రాంతీయ మేనేజర్ రితీశ్‌కుమార్ గుప్తా స్థానిక బ్యాంకులో విలేకరులతో మాట్లాడుతూ.. జరిగిన ఘటనపై తాము పూర్తి స్థాయిలో విచారణ జరిపి పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు- చెప్పారు. బ్యాంకు ద్వారా వినియోగదారులకు ఎలాంటి ఆర్థిక నష్టం వాటిల్లదని, ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

# విశాఖలో ఆహా ఏమి రుచులు

విశాఖపట్నం: విశాఖపట్నంలో రెస్టారెంట్లు, హోటళ్ల తీరు ఇప్పటికీ మారడం లేదు. అదే పాచిపోయిన ఆహారం, అదే నిల్వ ఉంచిన నాన్ వెజ్ వంటకాలను మళ్లీ మళ్లీ వేడి చేసి కస్టమర్లకు సరఫర చేస్తున్నారు. ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న ఈ రెస్టారెంట్లపై అధికారులు కొద్ది రోజుల క్రితం కొరడా ఝులిపించినా, వారి పద్ధతిలో ఎలాంటి మార్పు రాలేదు. గత నాలుగైదు రోజుల క్రితం వండిన చికెన్, మటన్, ఫిష్, రొయ్యలు లాంటి వంటకాలను తిరిగి వేడి చేసి ప్లేట్లలో పెట్టడం రోజువారీ పద్ధతిగా మారిపోయింది. తాజాగా విశాఖలోని ఎంవీపీలో ఉన్న 'ఆహా ఏమి రుచులు' రెస్టారెంట్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు సోదాలు చేశారు. ఈ తనిఖీల్లో 85 కిలోల పాచిపోయిన ఫుడ్ దొరికింది. పాచిపోయిన ఫుడ్ ను అధికారులు స్వాధీనం చేసుకుని శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపించారు.

# పాత్ ఫైండార్ పాఠశాలలో రెయిన్ డే సంబరాలు



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

పాత్ ఫైండర్ పాఠశాలలో ప్రీ-ప్రైమరీ పిల్లల కోసం రెయిన్ డే వేడుకలు ఆనందంగా నిర్వహించారు. చిన్నారులు వర్షపు ఆటలతో, నృత్యాలతో, పాటలతో సందడి చేశారు. వర్షం అందించే సంతోషం, ప్రకృతితో అనుబంధం, పర్యావరణ ప్రాముఖ్యత వంటి విషయాలను పిల్లలకు వివరించారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు రంగురంగుల రెయిన్‌కోట్లు, గొడుగులతో ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు కూడా పిల్లలతో కలసి ఆటలు ఆడి వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ సుభానోద్దీన్ వైస్ ప్రిన్సిపాల్ గాయత్రి , ఉపాధ్యాయులు కవిత, హైమావతి, నాగశ్రీ, మంజుల, లక్ష్మి, ఫెరోజ్ లు పాల్గొన్నారు.

# ఈవోను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్))**

శ్రీ మల్లికార్జున స్వామి ఆలయానికి నూతన ఈవో కందుల సుధాకర్ వచ్చిన సందర్భంగా శనివారం ఐనవోలు మండల కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సమ్మెట మహేందర్, మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, ఒంటిమామిడిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు గిర్క రాజు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు అద్దెంకి రమేష్, యూత్ నాయకులు మజ్జిగ శ్రీకాంత్, బిట్కూరి నాగరాజు, ఉడుత శ్రీకాంత్, గోనె ప్రణయ్, కొట్టం రమేష్ తదితరులు ఉన్నారు.

# కేంద్ర పథకాలను సద్వినయోగం చేసుకోవాలి

**కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సూచన**

**గుంటూరు,ఆగస్ట్23(జై భీమ్ న్యూస్):**

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునే విషయంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. పీఎం జేవీకే, పీఎం సూర్యఘర్ పథకాల అమలు, క్షేత్రస్థాయి సమస్యలపై గుంటూరు కలెక్టరేట్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ.. మైనారిటీలకు అవసరమైన సౌకర్యాలు కల్పించే పీఎంజేవీకే పథకంలో జగన్ తప్పుడు బిల్లులు పెట్టి మోసం చేశారని ఆరోపించారు. కేంద్రం నిర్వహించిన ఆడిట్‌లో ఈ విషయం వెల్లడైందన్నారు. ఆ తప్పులు సరిదిద్ది గుంటూరు తూర్పు నియోజకవర్గంలో మైనారిటీ- రెసిడెన్షియల్ స్కూల్, జీజీహెచ్ విస్తరణ పనులు, ఆటోనగర్‌లో కార్మికుల కోసం నైపుణ్యాభివృద్ధి కేంద్రం, అంజుమన్ ల్యాండ్‌లో మల్టీ పర్పస్ స్కిల్ సెంటర్‌ను ఏర్పాటు-చేయనున్నట్టు- తెలిపారు. సూర్యఘర్ పథకం కోసం దరఖాస్తులు వచ్చినా.. సౌర ఫలకాల ఏర్పాటు విషయంలో ఆలస్యం జరుగుతోందన్నారు. బ్యాంకు రుణాలు, పథకానికి సంబంధించిన పోర్టల్‌లో ఉన్న ఇబ్బందులు, అధికారులు- లబ్ధిదారుల మధ్య సమన్వయ లోపాలను సరిదిద్దుతామన్నారు.

# ఆదాయానికి మించి ఆస్తులు

**తిరుపతి,ఆగస్ట్23(జై భీమ్ న్యూస్):**

ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే కేసులో కర్నూలు కార్మిక శాఖ జాయింట్ కమిషనరు బాలు నాయక్ అరెస్ట్ అయ్యారు. తిరుపతి ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి బాలు నాయక్‌ను అరెస్ట్ చేశారు. అనంతరం రిమాండ్ నిమిత్తం ఆయన్ను నెల్లూరు ఏసీబీ కోర్టుకు తరలించారు. రెండవ రోజు ఏసీబీ అధికారులు రాఘవేంద్రనగర్లోని బాలు నాయక్ ఇంటితోపాటు-, కర్నూలులోని కార్యాలయం, అద్దె ఇల్లు, కుటుంబీకులు, బంధువుల ఇళ్లు, అన్నమయ్య జిల్లాలోని పౌల్ట్రీ ఫారంతో పాటు- 11 ప్రాంతాల్లో ఏక కాలంలో సోదాలు చేశారు. ఏసీబీ ఎఎస్పీ విమలకుమారి నేతృత్వంలో ఈ సోదాలు జరిపారు. బాలునాయక్ కుమారుడు నిర్వహిస్తున్న ఆర్వీ సర్జికల్ షాపులోనూ తనిఖీలు చేశారు. ఇంట్లో పలు కీలక రికార్డులు, అర కేజీ బంగారు నగలు, కిలో వెండి వస్తువులు, 3 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఆయన స్వగ్రామమైన రాయచోటి సమీపంలోని బిడికి తాండా, రాయచోటి, మదనపల్లె, చుట్టు-పక్కల ప్రాంతాల్లో ఇళ్లు, అపార్టుమెంట్లు-, పౌల్ట్రీ ఫారాలు, భూములకు సంబంధించి డాక్యుమెంట్ల ద్వారా 10 ఎకరాల భూమి గుర్తించారు. సంబేపల్లిలో ఆయన కుమారుల పేరుతో పౌల్ట్రీఫ్రారం ఉన్నట్లు- గుర్తించారు. వివిధ బ్యాంకులలో 18 ఖాతాలు, 25 లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్లు- కూడా ఏసీబీ గుర్తించింది. దీంతోపాటు-, మూడు టూవీలర్లు, రెండు కార్లు ఉన్నాయి. ప్రభుత్వ లెక్కల మేరకు బాలు నాయక్ ఆస్తులు మూడు కోట్లు-గా ఉండగా, మార్కెట్ విలువ సుమారుగా 20 కోట్లు- పైనే ఉంటుందని అంచనా.



# కొత్త తరం కథలంటే నాన్నకు ఇష్టం

**తండ్రి కమల్ గురించి శృతిహాసన్**

సెలబ్రిటీలు అంటే అందరికీ ఒకే అభిప్రాయం ఉంటుంది. కోట్ల రూపాయలు సంపాదిస్తారు, లగ్జరీ లైఫ్ ఎంజాయ్ చేస్తారు, ఖరీదైన కార్లు, బంగ్లాలు కొంటారు. నిజానికి చాలా స్టార్‌లు కూడా అలానే ఉంటారు. మార్కెట్లోకి వచ్చిన కొత్త లగ్జరీ కార్లను ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తారు. కోట్ల రూపాయల విల్లాలు, ఫారిన్ ప్రాపర్టీస్, బ్రాండ్‌డ్ వస్తువులు ఇవన్నీ వారి లైఫ్‌లో భాగమే. కానీ అందరికీ ఒకే ఫార్ములా ఉండదు! విశ్వనటుడు కమల్ హాసన్ మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంటారని అసలు విషయం కూతు శృతి హాసన్ బయటపెట్టింది. ఆయన ఖరీదైన కార్లు కొనరు. విల్లాలు, ఫారిన్ ప్రాపర్టీస్ జోలికే వెళ్లరట. ఈ విషయాన్ని ఆయన కుమార్తె శ్రుతి హాసన్ తాజాగా రివీల్ చేసింది. ఆమె చెప్పిన దానీ ప్రకారం.. 'నాన్నకి తెలిసినది ఒకటే - కొత్త కాన్సెప్ట్‌తో వచ్చే సినిమాల్లో పెట్టు-బడి పెట్టడం. టెక్నికల్ క్వాలిటీ ఉన్న కథలు అంటే ఆయనకు చాలా ఇష్టం. వాటికి అవసరమైన డబ్బు ఖర్చు చేయడంలో ఆయన ఎప్పుడూ వెనుకడుగు వేయరు. ఎందుకంటే నాన్నకు డబ్బు శాశ్వతం కాదన్న నమ్మకం ఉంది. సినిమాల ద్వారా సంపాదించిన దానికంటే పోగొట్టు-కున్నదే ఎక్కువ. కానీ ఇంట్లో చాలా సింపుల్ లైఫ్÷-టసైల్ ఇష్టపడతారు. ఖరీదైన వస్తువుల పై ఆయనకు అసలు ఆసక్తి ఉండదు. విల్లాలు, భూములు, ఫారిన్ ప్రాపర్టీస్ ఏవీ ఆకర్షణీయంగా అనిపించవు. బదులుగా, -టె-క్నాలజీకి సంబంధించిన కొత్త విషయాలు తెలుసుకోవడంలో ఎక్కువ ఆసక్తి చూపుతారు. అలాగే కొత్త ఐడియాస్, సబ్జెక్ట్స్ ఉన్న డైరెక్టర్స్‌ను ప్రోత్సహించడం ఆయనకు ప్యాషన్' అని శ్రుతి హాసన్ తెలిపింది. అంటే ఇండస్ట్రీలో చాలా మంది స్టార్‌లు సంపాదనతో పాటు- స్థిరాస్తులు కూడబెట్టుకుంటుంటే, కమల్ మాత్రం సినిమాల మీద ప్యాషన్ కోసం సంపాదన అంతా ఖర్చు చేసే వ్యక్తి అని చెప్పవచ్చు.

# కింగ్డమ్ నుంచి అన్నా.. పాట విడుదల




విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం కింగ్డమ్. భాగ్య శ్రీ బోర్సే కథానాయికగా నటించగా.. సత్యదేవ్ కీలక పాత్రలో నటించాడు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించాడు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో, సితార ఎంటర్-టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. తాజాగా ఈ సినిమా నుంచి ఎమోషనల్ సాంగ్ అన్నా అంటేనే పాట ఫుల్ వీడియోను విడుదల చేశారు. అన్నా అంటేనే.. ఉన్నానంటూనే అంటూ తన సోదరుడితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఎమోషనల్‌గా సాగింది ఈ పాట. ఈ పాటను కృష్ణకాంత్ రచించగా, అనిరుధ్ స్వరపరిచి స్వయంగా ఆలపించారు. ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ, సత్యదేవ్ అన్నదమ్ములుగా నటించారు. ఆ ఇద్దరి నేపథ్యంలో సాగే పాటే ఇది.




# ఎన్టీఆర్ స్ఫూర్తితో శ్రీలీలకు డ్యాన్స్ నేర్పించా

**తల్లి డాక్టర్ స్వర్ణలత ఆసక్తికర కామెంట్స్**

ప్రముఖ నటుడు జూనియర్ ఎన్టీఆర్ పై నటి శ్రీలీల తల్లి, డాక్టర్ స్వర్ణలత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శ్రీలీలకు డ్యాన్స్ నేర్పించేందుకు ఎన్టీఆర్ స్ఫూర్తి అని తెలిపారు. జగపతి బాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న 'జయమ్ము నిశ్చయమ్మురా' టాక్‌షోలో శ్రీలీల, స్వర్ణలత పాల్గొన్నారు. బాల్యంలో ఎన్టీఆర్ కూచిపూడి నృత్య ప్రదర్శనకు సంబంధించిన ఫొటోని డిస్‌ప్లే చేయగా.. స్వర్ణలత నాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు.నాకు అమ్మాయి పుడితే డ్యాన్స్ నేర్పించాలని నిర్ణయించుకున్న క్షణాల్ని గుర్తుచేసే ఫొటో ఇది అని తెలిపారు. అప్పుడు ఎన్టీఆర్‌తో మీరు మాట్లాడారా? అని అడగ్గా.. 1997లో లాస్‌ఏంజెలెస్‌లో జరిగిన 'తానా' సభల్లో మాట్లాడా. అనుకున్నట్టే శ్రీలీలకు డ్యాన్స్ నేర్పించానని స్వర్ణలత తెలిపారు. తాను తెలుగు, కన్నడ, హిందీ, ఇంగ్లిష్‌లో మాట్లాడగలనని, కొత్త భాష నేర్చుకోవడం ఎప్పుడూ ఆసక్తే అని శ్రీలీల ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 'కెరీర్‌లో దూసుకెళుతున్నావ్. వేరే హీరోయిన్ల అవకాశాలు కూడా తీసుకుంటు-న్నావ్' అని జగపతి బాబు సరదాగా అన్నారు. ఈ ఎపిసోడ్ ఓటీటీ- 'జీ 5'లో స్ట్రీమింగ్ అవుతోంది. తొలి ఎపిసోడ్‌లో ప్రముఖ నటు-డు నాగార్జున సందడి చేసిన సంగతి తెలిసిందే. ఇటీవల 'జూనియర్' మూవీతో ప్రేక్షకులను పలకరించిన శ్రీలీల.. 'మాస్ జాతర', 'పరాశక్తి' 'ఉస్తాద్ భగత్‌సింగ్' తదితర చిత్రాల్లో నటిస్తున్నారు. ఎన్టీఆర్ కూచిపూడి నృత్యంలో శిక్షణ పొందిన సంగతి తెలిసిందే. 12 ఏళ్ల సాధనలో వందకిపైగా ప్రదర్శనలిచ్చారు.

# రామాయణ అందరికీ నచ్చి తీరుతుంది

**నచ్చలేదంటే నిర్మాణ లోపంగా భావిస్తాం**
**నిర్మాత నమిత్ మల్హోత్రా ఆసక్తికర కామెంట్**



బాలీవుడ్ నుంచి వస్తున్న ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌లలో 'రామాయణ' (దాదాపు రూ.4000 కోట్ల బడ్జెట్‌తో రూపొందుతున్నది. ఈ ప్రాజెక్ట్‌లో సాయిపల్లవి, బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, కన్నడ స్టార్ నటుడు యష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాకు దంగల్ సినిమా దర్శకుడు నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా.. నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్నాడు. రణ్‌బీర్ కపూర్ రాముడి పాత్రలో నటిస్తుండగా.. సాయి పల్లవి సీత పాత్రను పోషిస్తుంది. కన్నడ స్టార్ నటుడు యష్ రావణుడి పాత్రలో నటించబోతున్నాడు. ఇక హనుమంతుడి పాత్రలో సన్నీ డియోల్, -కైకేయి పాత్రలో లారా దత్తా నటిస్తుండగా.. లక్ష్మణుడి పాత్రలో రవి దూబే నటించబోతున్నాడు. రెండు పార్టులుగా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ సినిమా విషయంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు చిత్ర నిర్మాత నమిత్ మల్హోత్రా. రామాయణ చిత్రం కేవలం భారతీయ ప్రేక్షకులనే కాకుండా.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను ఆకట్టుకోవడమే లక్ష్యంగా నిర్మిస్తున్నామని నిర్మాత నమిత్ మల్హోత్రా అన్నారు. హాలీవుడ్ నుంచి వచ్చిన గ్లాడియేటర్, అవతార్ సినిమాల మాదిరిగానే ఈ చిత్రం కూడా భారీ స్థాయిలో ఉండబోతుందని తెలిపాడు. అయితే ఈ సినిమా ఎంత భారీగా తెరకెక్కించిన కూడా హాలీవుడ్ ప్రేక్షకులకు నచ్చకుంటే ముమ్మాటికి అది మేకర్స్ తప్పేనని నమిత్ మల్హోత్ర తెలిపాడు. అప్పుడు ఈ సినిమా ఇంకా బాగా చేసి ఉండాల్సింది అనుకుంటానని నమిత్ తెలిపాడు.